ఘనంగా శ్రీ వాగ్దేవి హైస్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి హైస్కూల్‌లో కిన్నెర్ గార్డెన్స్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ వాగ్దేవి హై స్కూల్ కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం లాగే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా తమ విద్యార్థులు చదువుల్లో అగ్రగామిగా నిలుస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, హరికృష్ణ రెడ్డి, సింహాచలం, వికాస్ పాఠశాల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్లపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలి

నవతెలంగాణ-రాయికోడ్



మైనర్ అమ్మాయిలు, అబ్బాయిలపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా నిఘా ఉంచాలని స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలు ముగించుకొని ఇంటికి వస్తున్నారని.. కాబట్టి వారిపై ప్రత్యేక చొరువ తీసుకుని నిఘా పెట్టాలన్నారు. అమ్మాయిల విషయంలో వారి ఫోన్లను గమనిస్తూ ఉండాలన్నారు. తెలిసి తెలియని వయసులో పక్కదారి పట్టి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని.. అలాంటివి కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవి కావడంతో.. చెరువులు, నదుల్లోకి ఈతకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నా రన్నారు. అంతేకాకుండా యువత ఆల్కహాల్ , డ్రగ్స్ సిగరెట్స్, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వడం నేరమన్నారు. మైనర్ల జీవితాలు నాశనం కాకుండా వారి తల్లిదండ్రులు ప్రత్యేకంగా నిఘా ఉంచి.. వాళ్లను మంచిదారిలో ప్రయాణించే విధంగా సలహాలు ఇవ్వాలన్నారు.



రిటైర్డ్ పోలీస్ అధికారుల జిల్లా కార్యవర్గం ఎన్నిక

నూతన సంఘం ఆధ్వర్యంలో ఎస్పీకి సన్మాన సత్కారం

నవతెలంగాణ-సదాశివపేట

పట్టణంలోని గురునగర్ కాలనీ రిటైర్డ్ ఎస్ఐ ఎల్లయ్య నివాస గృహంలో శనివారం సంగారెడ్డి జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా బి.ఎల్లయ్య, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్‌గా జీ.విట్టల్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎండి అఫ్జల్, గోవింద్, ప్రధాన కారదర్శిగా ఎం.మహేష్, ట్రెజరర్‌గా కే.శ్రీనివాసరావు, కార్యదర్శులుగా కే.విజయ్ ప్రకాష్, ఏ.మోహన్, ఉప కార్యదర్శిగా ఏ ప్రభాకర్ రావు, ఎండి షఫీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.ప్రభాకర్ రెడ్డి, కే.జీవన్, కార్యవర్గ సభ్యులుగా జాంగిర్, కే.బుచ్చయ్య, టీ బక్కప్ప, ఎండి రహీం, ఏం మల్లికార్జున్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన ఎల్లయ్య మాట్లాడుతూ.. రిటైర్డ్ పోలీస్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని. తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు సంఘం సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంగారెడ్డిలో ఎస్పీ రూపేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలదండతో సత్కరించారు.



కాలుష్యం చేస్తున్న ఆర్ఎంసి ప్లాంట్లను తొలగించాలి

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని మై హెూమ్ అంకురా ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఆర్ఎంసి ప్లాంటును వెంటనే తొలగించాలని కోరుతూ కాలనీవాసులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మీ హెూమ్ అంకురా కాలనీ వాసులు మాట్లాడుత..నా నిబంధనలకు విరుద్ధంగా జనావాసాలు ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఆర్ఎంసి ప్లాంట్ వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఈ ప్లాంట్ వల్ల వెదజల్లే వాయు కాలుష్యం జరిగి.. తద్వారా ఎందరో అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆర్ఎంసి ప్లాంటును తొలగించాలన్నారు. లేనియెడల కాలనీవాసులు అందరం కలిసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలాపూర్ పీఏసీస్ చైర్మెన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, మై హెూమ్ అంకుర అధ్యక్షులు శ్రీధర్, నాయకులు దినేష్, రఘురాం రెడ్డి, గణేష్, రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలోకి మొగుడంపల్లి జెడ్పీటీసీ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగడంపల్లి జెడ్పీటీసీ అరుణ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుగుణమ్మలు శనివారం ఎంపీ బి.బి.పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. బి.బి పాటిల్ ఆహ్వానం మేరకే బీజేపీలో చేరినట్టు అరుణమోహన్ రెడ్డి తెలిపారు.



కామ్రేడ్ బిటి రణదీవే వర్ధంతి

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని బొంతపల్లి పారిశ్రామికవాడాల్లో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవే వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. న్యూలాండ్ పరిశ్రమ కార్మికులు రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలపై తిరుగుబాటు ప్రారంభించిన సీఐటీయూ వ్యవస్థాపకులు బి.టి రణధీవే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రావు, వెంకటేష్ గౌడ్, హుస్సేన్ పలువురు కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శ్లోకా ద స్కూల్ అడ్మిషన్లు ఆపాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

శ్లోకా ద స్కూల్ అడ్మిషన్లు ఆపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న శ్లోకాద స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బిల్డింగ్ పూర్తికాకుండానే, పర్మిషన్ లేకుండానే శ్లోకా ద స్కూల్ యజమాన్యం ప్రచార ఆర్భాటాలు చేస్తూ అడ్మిషన్లు తీసుకుంటున్నదని మండిపడ్డారు. పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు తీసు కోవద్దని విద్యాశాఖ ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. ఇవేమీ పట్టించుకోకుండా బహి రంగంగానే ప్రచారం చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ అడ్మిషన్లు తీసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని అడ్మిషన్ ఆపాలన్నారు. జిల్లాలో పర్మిషన్ లేని స్కూల్స్‌లో అడ్మిషన్లు తీసుకోవద్దని ఆ స్కూల్ పేర్లు విద్యాధికారులు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడే తల్లిదండ్రులు విద్యార్థులు మోసపోకుండా ఉంటారన్నారు. విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ,శ్రీకాంత్, కార్తీక్ ప్రవీణ్‌కుమార్, అఖిల్, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..

రాష్ట్రానికి కరువొచ్చింది

- మోసపూరిత హామీలతో గద్దెనెక్కి.. రైతులను ఆగం చేస్తున్నారు
- లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నా పట్టించుకున్న పాపాన పోవట్లేదు
- బీజేపీ కూడా మద్దతు ధర పేరుతో రైతులను మోసం చేసింది
- పార్లమెంట్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు





నవతెలంగాణ-సంగారెడ్డి, జహీరాబాద్

'కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. రాష్ట్రానికి కరువు వొచ్చింది.. మోసపూరిత హామీలతో రైతులను ఆగం చేసిన కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి' మాజీ మంత్రి, సిద్దిపేట ప్రస్తుత హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన రైతుదీక్షలో, అలాగే జహీరాబాద్ పట్టణంలోని పీవీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన జహీరాబాద్ పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని.. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు ఆత్మస్థైర్యం ఇవ్వాలని ఏ మాత్రం ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు పెద్దపీట వేసి.. ఎండిన పంటలకు కూడా సాయం అందజేశామని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం ఎంతసేపూ బీఆంఎస్‌ను తిట్టడమే తప్పా.. రైతులను ఆదుకున్న పాపాన పోవట్లేదని మండిపడ్డారు. తమ మీది కోపాన్ని రైతులపై చూపించొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుబంధు రూ.15వేలు, రైతు కూలీలకు రూ.15 వేలు, పంటలకు బోనస్‌గా క్వింటాల్‌కు రూ.500 ఇస్తామని మాయమాటలు చెప్పి..రైతులను మోసం చేశారన్నారు. అంతేకాకుండా నిరుద్యోగులకు 4వేల నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధి, రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చి.. తీరా మాట మారించారన్నారు. అలాగే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లో భాగంగా లబ్దిదారులకు చెక్కులు ఇవ్వడం లేదని దాంతో ఆడపిల్లల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటిని సక్రమంగా సరఫరా చేయకపోవడంతో.. ప్రజలు తాగు నీటికి కూడా నానా అవస్థలు పడుతున్నారన్నారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల పాఠశాల అధ్యాపకులకు మూడు నెలలుగా జీతాల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాగు, తాగు నీటికి ప్రజలు అరిగోస పడుతున్నారన్నారు. పంట పొలాలు ఎండిపోయి ఆందోళనలో ఉన్న రైతన్నకు కేసీఆర్ ఆత్మస్థైర్యం ఇవ్వడానికి పొలం బాట పడితే.. కాంగ్రెస్ మంత్రులు జీర్ణించుకోలేక కేసీఆర్‌పై వ్యక్తిగత దూషణకు దిగుతున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

అలాగే కేంద్ర బీజేపీ సర్కార్ కూడా రైతు, ప్రజా, కార్మిక వ్యతిరేక విధనాలకు పాల్పడుతున్నదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు దొందూ దొందే అని దుయ్యబట్టారు. బీజేపీతో కలిస్తే జోడి లేకుంటే ఈ.డి అని బెదిరింపులకు దిగడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కేసుల పేరుతో ప్రభుత్వాలు బెదిరిస్తున్నాయని.. ఆ బెదిరింపులకు ఎవరూ భయపడొద్దన్నారు. కార్యకర్తల ప్రాణాలకు తన ప్రాణాలు అడ్డేసి అండగా నిలుస్తానని ధైర్యం చెప్పారు. బి.బి పాటిల్‌కు బీఆర్ఎస్ సముచిత స్థానం కల్పించిందని.. రెండు సార్లు ఎంపీగా కూడా అవకాశం ఇచ్చి గెలిపించింద'న్నారు. కానీ ఆయన తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన విధంగా బీఆర్ఎస్‌ను మోసం చేశాడని మండిపడ్డారు. కాబట్టి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో గుణపాఠం చెప్పి.. బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి రైతు దీక్షలో జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, దేవిశ్రీ ప్రసాద్, డీసీసీబీ ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం, రాజేశ్వరరావు దేశ్పాండే, కాసాల బుచ్చిరెడ్డి, కొండల్ రెడ్డి, నందకిషోర్, నర్సింలు, అజీమ్, జహీరాబాద్ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ రెడ్డి, టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తం, దశథ్ రెడ్డి, శివకుమార్, దేవి ప్రసాద్, స్వప్న భాస్కర్, ఆనందం, నరసింహులు, తట్టు నారాయణ యాదవ్, నామరవి కిరణ్, ఆర్.సుభాష్, రాజ్‌కుమార్ దేశ్‌పాండే, రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డుకు మొరం కష్టాలు

- మొరం దొరకకపోవడంతో నిలిచిపోతున్న రోడ్డు పనులు

నవతెలంగాణ-వట్‌పల్లి



మట్టి రోడ్డుకు మొరం కష్టాలు తప్పడం లేదు. మొరం కొరతతో రోడ్డు నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోతున్నాయి. మంత్రి దామోదర్ రాజనర్సింహ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మండలంలోని పల్వట్ల నుంచి ఉసిరిక పల్లి వెళ్లే బీటీ రోడ్డులో గౌతపూర్ నుంచి గొర్రెకల్ శివారు వరకు ఏడు కిలోమీటర్ల 800 మీటర్ల వరకు కోటి 30 లక్షల రూపాయలను కేటాయించడంతో.. గత మార్చిలో పనులకు శంకుస్థాపనలు చేశారు. నిబంధనల మేరకు మట్టి రోడ్డు పైన మొరం వేయాల్సి ఉండగా.. గ్రామ శివారులోని 147 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో నుంచి మొరం తవ్వకాలను ప్రారంభించి పనులను కొనసాగించారు. ఈ క్రమంలో 147 సర్వేనెంబర్‌కు ఆనుకొని ఉన్న 148 సర్వేనెంబర్ లోని పట్టాదారులు తమ భూమిలో నుంచి మట్టి తవ్వకాలను చేపడుతున్నారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన రెవెన్యూ అధికారులు మొరం తవ్వకాలను నిలిపివేశారు. దాంతో మట్టి రోడ్డుకు మొరం తరలింపు నిలిచిపోవడంతో రోడ్డు పనులు పెండింగ్ పడ్డాయి. అయితే పదేండ్లుగా వట్‌పల్లి, పూతలగూడ శివారులోని మోడల్ స్కూల్ పక్కన చేపడుతున్న మొరం తవ్వకాలను అడ్డుకోని రెవెన్యూ అధికారులకు... ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలు గుర్తుకు వచ్చాయా అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 148 సర్వే నంబర్‌లోని వ్యవసాయ పట్టా భూయజమానులు ఎన్ని ఎకరాల్లో విస్తీర్ణం కలిగి ఉన్నారో.. 147 సర్వే నంబర్లు ప్రభుత్వ భూమి ఎంత విస్తీర్ణం ఉన్నదో సర్వే చేపట్టి ప్రభుత్వ భూమిని గ్రామాభివృద్ధి అవసరాల కోసం కేటాయించాలని అధికారులకు విన్నవించారు. రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులను అడ్డుపెట్టుకొని మొరం తరలింపును నిబంధనల పేరుతో అడ్డుకపోవడం అభివృద్ధి పనులకు అడ్డుకట్ట వేడయమే అవుతుందన్నారు. 2021లో 147, 149 సర్వే నెంబర్లలో అప్పటి అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు సర్వే చేపట్టి పట్టా భూమికి, ప్రభుత్వ భూమికి హద్దులను చూపించి గుర్తులు పెట్టారని.. అయితే ఆ హద్దులను తొలగించి గుర్తులను చెరిపివేసి ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిని విడిపిస్తే గ్రామానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. గౌతాపూర్ నుంచి గొర్రెకల్ వరకు వేస్తున్న రోడ్డు నిర్మాణం పూర్తయితే నిర్జప్లాల, ఉసిరికపల్లి, గౌతాపూర్ దరఖాస్తుపల్లి గ్రామాలకు వెళ్లేందుకు ఎనిమిది కిలోమీటర్లు దూరాభారం తగ్గిపోతుందని మంత్రి దృష్టికి తీసుకుపోగా.. వెంటనే నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. కాబట్టి ఈ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. కాగా త్వరలోనే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి మొరం కష్టాలను తీసుకువెళ్లనున్నట్టు రోడ్డు నిర్మాణ నిర్వాహకులు చర్చించుకుంటున్నట్టు తెలిసింది.



నిరుపేదలకు రంజాన్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ-జహీరాబాద్

ఇస్లామిక్ సెంటర్‌లో ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పేదలకు రంజాన్, రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ.. నిరుపేదలందరూ శాంతియుతంగా పండగ జరుపుకోవడమే ముస్లిం యాక్షన్ కమిటీ లక్ష్యమన్నారు. మౌలానా అబ్దుల్ ముజీబ్ ఖాస్మీ, ముఫ్తీ నజీర్ అహ్మద్ హసమీ, మౌలానా ఇర్ఫాన్ నద్వీ, ఖాజీ సయ్యద్ జియావుద్దీన్, ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షుడు ముహమ్మద్ యూసుఫ్ మషాద్ మోయిజ్ ముతమేద్ అబ్దుల్ సమీ అడ్వకేట్, మహ మ్మద్ ఫరూఖ్ అలీ సయ్యద్ మసూద్ హుస్సేన్ సయ్యద్ జలాలుద్దీన్, అయాలుద్దీన్. పటేల్, అజీముద్దీన్ మెహబూబ్ ఘోరీ అబ్దుల్ సత్తార్, హఫీజ్ అక్బర్ ఖాదిర్, ముహ మ్మద్ నసీర్ తదితరులు పాల్గొన్నారు.



రేజింతల్ పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సఫియా సుల్తానా మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి ఆరోగ్య అలవాట్లు పాటించాలన్నారు. సమతుల్య ఆహారంతో పాటు క్యాన్సర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం
- బిటి రణదీవే ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని పిలుపు

నవతెలంగాణ-సంగారెడ్డి, పటాన్‌చెరు





కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం పిలుపునిచ్చారు. సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణదీవే 34వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం సంగారెడ్డిలోని స్థానిక సుందరయ్య భవన్‌లో, అలాగే పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక భవన్‌లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి అధ్యక్షతన రణదీవే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో మల్లేశం మాట్లాడుతూ.. బిటి రణదీవే సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులుగా పని చేశారని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడానికి తన వంతు కృషి చేశారన్నారు. బిటి రణదీవే ఆశయాలకు అనుగుణంగా పని చేయాలన్నారు.ఏప్రిల్ మాసంలో మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా తుంగలో తొక్కిందని,కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్మికుల, ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదని.. ప్రజల మధ్యన మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. పరిశ్రమల్లో అనేక ప్రమాదాల్లో కార్మికులు మృతిచెందుతున్నా.. పాలకులలో చలనం లేకపోవడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో సీఐటీయూ యాదగిరి, బాబురావు, దత్తు, సాయిలు, మనీ, మంజుల, లక్ష్మి, రజిత, సుజాత, పద్మమ్మ, రాజేష్, వెంకటమ్మ, పటాన్‌చెరులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు సంతోష్, శ్రీనివాస్కాంత కుమార్, రామకృష్ణ, రాంరెడ్డి, రోషన్, మూర్తిలు పాల్గొన్నారు.

గీతం అధ్యాపకుడికి సెర్చ్ పరిశోధనా ప్రాజెక్టు

నవతెలంగాణ-పటాన్‌చెరు



హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ సుధాకర్ సింఘకు భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగానికి చెందిన పరిశోధనా బోర్డు(సెర్చ్) భూగర్భ జలాల అంచనా కోసం పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసింది. ఈ విషయాన్ని సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్.అఖిలేష్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. చత్తీస్‌ఘఢ్, మధ్య భారతంలోని రాయ్‌పూర్ జిల్లాలో భూగర్భ జలాల కృత్రిమ మేథ-మెషిన్ లెర్నింగ్ ఆధారిత గుణాత్మక, పరిమాణాత్మక అంచనా' పేరిట చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు సెర్చ్ తగిన పరిపాలనా అనుమతులను మంజూరు చేసినట్టు ఆయన వివరించారు. 36 నెలల కాలవ్యవధి గల ఈ ప్రాజెక్టుకు రూ.32.03లక్షల గ్రాంటును మంజూరు చేసినట్టు తెలిపారు. నీటి వనరుల నిర్వహణ సవాళ్లను పరిష్కరించడంలో, ఈ ప్రాంతంలో స్థిరమైన భూగర్భ జలాల వినియోగాన్ని నిర్ధారించడంలో ప్రాజెక్టు కీలక భూమిక పోషించనుందన్నారు. ఈ పరిశోధనలో సాయపడేందుకు గాను జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) అవసరం ఉందని, వాటర్ రిసోర్సెస్ లేదా పర్యావరణ ఇంజనీరింగ్ లో ఎంటెక్/ఎంటెక్ డిగ్రీతో పాటు గేట్ అర్హత సాధించిన వారికి ప్రాధాన్యం ఉంటుందని డాక్టర్ అఖిలేష్ పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 782 823 4148ను సంప్రదించాలి లేదా ssingha@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని సూచించారు. భారత శాస్త్ర-సాంకేతిక విభాగం నుంచి పరిశోధనా ప్రాజెక్టు పొందిన డాక్టర్ సింఘను గీతం హైదరాబాద్ ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య తదితరులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. గడువులోగా పరిశోధనను పూర్తిచేయమని సలహా ఇచ్చారు.

పేదల గుడిసెలు కూల్చడం దుర్మార్గం

- వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలోని ఉన్న ఎర్రకుంటలో నిరుపేదలు ఇండ్లు లేక గుడిసెలు వేసుకుంటే.. రెవెన్యూ అధికారులు అక్రమంగా ఆ గుడిసెలను కూల్చేయడం చాలా దారుణమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. జయరాజు అన్నారు. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం జయరాజు మాట్లాడుతూ.. ఇండ్లులేని పేదలు నిలువ నీడ కోసం గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ అధికారులు కూల్చేయడం సమంజసం కాదన్నారు. అనేక మంది ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్కడ ఇల్లు నిర్మిస్తే.. వాటిని మాత్రం కూల్చకుండా పేదల గుడిసెలను తొలగించడం అన్యాయమన్నారు. పెద్ద పెద్ద నాయకులు ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటే వాళ్ల పైన చర్యలు ఎందుకు తీసుకోరని ప్రశ్నించారు. పేదల గుడిసెలు కూల్చేసిన రెవెన్యూ అధికారుల పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,అతిమెల మాణిక్యం, నాయకులు యాదగిరి, దత్తు, సాయిలు, మనీ,మంజుల, పద్మమ్మ ,మనీ, చంద్రయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రణదీవే చిత్రపటానికి నివాళ్లు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బి.టి. రణదివే చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లర్పిం చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సతీష్, కేవీపీఎస్ నాయకులు మోషప్పా, ఆటో యూనియన్ నాయకులు పవన్,విజయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి.. నీట మునిగి యువకుడు మృతి

నవతెలంగాణ-పుల్కల్

స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లిన ఓ యువకుడు.. నీట మునిగి మృతి చెందాడు. ఈ ఘటన పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో ఉన్న సింగూరు ఎడమ కాలువ వద్ద జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బస్వాపూర్ గ్రామానికి చెందిన దప్పు వినోద్(22) కొన్నాళ్ళుగా సదాశివపేటలోని ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. శనివారం రోజున తన స్నేహితులతో కలిసి సరదాగా ఈత కొట్టడానికి గ్రామ శివారు పక్కనే ఉన్న సింగూరు ఎడమ కాలువ వద్దకు వెళ్లారు. అయితే వినోద్‌కు ఈత రాకపోవడంతో ఒక్కసారిగా నీటిలో మునిగిపోయాడు. గమనించిన తోటి స్నేహితులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విషయం తెలియడంతో.. అధికారులు సింగూరు ఎడమ కాలువ నీటిని నిలిపివేశారు. మత్స్యకారులు, గ్రామస్తులు కలిసి సుమారు రెండు గంటల పాటు తీవ్రంగా శ్రమిస్తే వినోద్ మృతదేహం లభ్యమైంది. విషయం తెలుసుకున్న పుల్కల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



నవతెలంగాణ
సమస్త తెలుగు వేదిక
సంగారెడ్డి
2
ఆదివారం | 07 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

ఎన్ఎస్ఎస్ బహుమతికి సంగారెడ్డి విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎన్ఎస్ఎస్ (నేషనల్ స్పేస్ సొసైటీ) అమెరికా ప్రతి ఏటా వివిధ అంశాలలో పాఠశాల స్థాయి విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తుంది. ఈఏడు నిర్వహించిన పోటీలో తెలంగాణలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా.. నారాయణ సంగారెడ్డి బ్రాంచ్‌కి చెందిన 8వ తరగతి విద్యార్థి సాయి కార్తీక్ రెడ్డికి ఎన్ఎస్ఎస్ ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. తమ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎన్ఎస్ఎస్ ప్రథమ బహుమతికి ఎంపిక కావడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ స్ఫూర్తితో విద్యార్థులు ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఏజీఎం వల్లి కుమార్ విద్యార్థి సాయి కార్తీక్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎం, గోపాల్ రెడ్డి, ఆర్అండ్‌డి హెడ్ అనిల్ కుమార్, కోఆర్డినేటర్ కనకరాజు ఏడి అశోక్ రాజు ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ తోసిఫ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తిరుపతి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హరీశ్‌రావును కలిసిన కొలను బాల్‌రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును ఆయన నివాసంలో మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో హరీశ్‌రావుతో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. భేటి అయిన వారిలో కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



బొల్లారంలో పోలీస్ ఫ్లాగ్‌మార్చ్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బొల్లారం సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతీ ఒక్క ఓటరు తమ ఓటు హక్కును శాంతియుత వాతావరణంలో వినియోగించుకోవాలన్నారు. పోలీస్ ఫ్లాగ్‌మార్చ్ హనుమాన్ టెంపుల్ నుండి కొత్త బస్టాండ్, అన్ని కాలనీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిఐలు, ఎస్సైలు,ఎఎస్సైలు, పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నాసిరకం హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను నిలిపివేయాలి

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల గ్రామంలో చేపడుతున్న హెల్త్‌సెంటర్ నిర్మాణం పనులు నాసిరకంగా ఉన్నాయని.. వాటిని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక, రోబోస్యాడ్ రెండు సరి సమానంగా మిక్స్ వేసుకొని నాణ్యమైన సిమెంట్ వాడకుండా కేవలం రోబోస్యాడ్‌తో నిర్మిస్తున్నారని గ్రామస్తులు సంబంధిత శాఖ ఏఈ పీఆర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ.. పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నాణ్యతపరమైన హెల్త్‌సెంటర్ నిర్మాణం పనులు చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పుల్కల్‌లో బీజేపీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-పుల్కల్

మండల కేంద్రమైన పుల్కల్‌లో శనివారం బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లుగా అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తూ పాలన సాగిస్తున్నదన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త సైనికుల్లాగా పనిచేసి అత్యధిక మెజార్టీతో బీజేపీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల అధ్యక్షులు కుమ్మరి పాండరీ, ఉపాధ్యక్షులు అమ్ముల నవీ, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

44వ బీజేపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి


సంగారెడ్డి పట్టణంలోని 132 బూత్‌లో బీజేపీ మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ కె.అశ్వంత్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం పనిచేసే పార్టీ బీజేపీ అని అన్నారు. బిజెపి మెదక్ పార్లమెంట్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం టిఫిన్‌పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గుమ్మడిదల : మండల కేంద్రంలోని బీజేపీ నూతన కార్యాలయం ఎదుట పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు పలుగు గోవర్ధన్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపు దిశగా ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బుచ్చగారి రాంరెడ్డి, మిరియాల శేఖర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గిద్దె రాజు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులురాజారెడ్డి, ఉదయ్ కుమార్, చింతల యాదగిరి, యువమోర్చ అధ్యక్షులు బాల్‌రెడ్డి, మండల ఓబీసీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజన తదితరులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్ : జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బి.బి పాటిల్ గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు ఓకాంర్ యాదవ్ పిలుపునిచ్చారు. గంగ్వార్ చౌరస్తాలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఓకాంర్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, రాహుల్, శ్రీకాంత్, ఓనం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిద్ధారెడ్డి, ప్రభాకర్, ఉప్పరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



జిన్నారం : జిన్నారం మండలంలో బీజేపీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నేతలు ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి నర్సింగ్ రావు మండల నాయకులు కొత్త కాపు జగన్ రెడ్డి, రమేష్ సుధాకర్ శ్రీనివాస్ బృందం పాల్గొన్నారు.



ఝరాసంగం : ఝరాసంగం మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద శనివారం బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షులు బంటు విశ్వనాథం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అనిత పాటిల్,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు పడమటి శ్రీనివాస్, యాదవ రెడ్డి, రవి కుమార్ కులకర్ణి,కార్యదర్శి అశోక్, యువ మోర్చా మండల అధ్యక్షులు వినోద్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు బానోత్ గణేష్,మంజుల తదితరులు పాల్గొన్నారు.

సార్లు రాక..
గేటు ముందే విద్యార్థులు



- ఓ పీరియడ్ దాటినా ఆరుబయటే ఎదురుచూపులు
- సమయ పాలన పాటించని పంతుళ్లు
- పార్లమెంట్ ఎన్నికల శిక్షణలో ఉన్నామంటూ విధులకు ఎగనామం
- పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం
- కొరవడిన విద్యాశాఖ పర్యవేక్షణ

నవతెలంగాణ-ఝరాసంగం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలకు ఉదయం ఎనిమిది గంటల నుంచి 12:30 వరకు ఒంటిపూట బడులను గత నెల 15 నుంచి ప్రారంభించింది. కాగా ఉదయం ఎనిమిది గంటలకు ప్రేయర్ నిర్వహించాలని విద్యాశాఖ సర్క్యులర్ జారీ చేసింది. కాగా సమయపాలన పాటించి విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే పాఠశాల ప్రార్థనా సమయం ముగిసి.. ఫస్ట్ పీరియడ్ పూర్తయ్యే సమయానికి కూడా పాఠశాలకు రాకపోవడంతో.. తాళాలు వేసి ఉన్న గేటు ముందే విద్యార్థులు పడిగాపులు కాయల్సి వచ్చింది. ఈ దుస్థితి ఝరాసంగం మండలంలోని పలు పాఠశాలలో 'నవతెలంగాణ' పరిశీలనకు శనివారం దర్శనమిచ్చాయి. ఇంత జరిగినా పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా కనిపిస్తోంది.

మండలంలోని మచ్నూర్, క్రిష్టాపూర్, బిడేకన్నే, గ్రామాలతో పాటు గిరిజన తాండాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉదయం ఎనిమిది గంటలకు ప్రార్థనా సమయానికి హాజరు కావాల్సి ఉండగా.. ఎనిమిది గంటల 20 నిమిషాలు దాటుతున్న పాఠశాల గదులకు తాళాలు కూడా తీయలేదు. దాంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు ఉపాధ్యాయుల కోసం ఆరుబయట ఎదురుచూపులు చూశారు. బిడేకన్నే ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సమయం 8:30 అవుతున్న ఉపాధ్యాయులు రాకపోవడంతో విద్యార్థులే ప్రేయర్ చేస్తున్న ఘటనలు కనిపించాయి. ఈ పాఠశాలలో 5 మంది ఉపాధ్యా యులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ పాఠశాలకు హైదరాబాద్ పట్టణం నుంచి అప్‌అండ్‌డౌన్ చేస్తూ టీచర్లు విధులకు హాజరు కావడంతో వారు ఎప్పుడు వస్తున్నారో... ఎప్పుడు తిరిగి వెళుతున్నారో అర్థం కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. క్రిష్టపూర్ ప్రాథమికోన్నత పాఠశా లలో 8 గంటలు అయిపోయినా నలుగురు ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ఒక్కరు కూడా సమయానికి రాలేదు. దాంతో విద్యార్థులు ఉపాధ్యాయుల రాక కోసం వేచి ఉన్నారు. గతంలో అనేకసార్లు ఉపాధ్యాయులు పాఠశాలకు సక్రమ ంగా రావడం లేదని వారి సొంత పనులు పూర్తి చేసుకున్నకే ఇష్టానుసారంగా చుట్టపు చూపుగా పాఠశాలకు వస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



ఉపాధ్యాయులు లేకుండానే ప్రేయర్ చేస్తున్న విద్యార్థులు



నిర్లక్ష్యపు నీడలో సీఆర్పీలు, క్లస్టర్ హెడ్మాస్టర్లు..

ఎండాకాలం దృష్ట్యా ప్రభుత్వం ఒంటిపూట బడులు నిర్వహిస్తుండగా పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో పరీక్షల సమయంలో విద్యార్థుల చదువు వ్యర్థమయ్యేలా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సెలవు ఉండి మరుసటిరోజు వర్కింగ్ డే ఉంటే.. ఆ మరుసటి రోజు సెలవు పెట్టకుండా విధులకు హాజరు కాకుండా వరుసగా ఆదివారం కలిపి మూడు రోజులు పాఠశాలకు రావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యా యుల పనితీరును పర్యవేక్షించాల్సిన మండల ఎంఈఓ, క్లస్టర్ హెచ్ఎంలు, సిఆర్పిల పర్యవేక్షణ నామమాత్రంగానే ఉందని తెలుస్తోంది. ఉపాధ్యాయులందరూ పార్లమెంట్ ఎన్నికల శిక్షణలో ఉన్నారని అందువల్లనే వారు విధులకు హాజరుకావడం లేదని మండల విద్యాధికారి చెప్పడం విడ్డూరంగా కనిపిస్తోంది. ఎందుకంటే పిఓ, ఏపీ ఓలకు సంబంధించిన శిక్షణ రెండు రోజుల క్రితమే ముగిసింది. ఈ విషయం గమనిస్తే ఆయనే టీచర్లను వెనకేసుకొస్తున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నది నిరుపేద విద్యార్థులే కాబట్టి ఇప్పటికైనా విద్యాశాఖ జిల్లా అధికారులు స్పందించి ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించాలని నిరుపేదల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారికి ఉజ్వల భవిష్యత్ అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉపాధ్యాయులు ఎన్నికల శిక్షణలో ఉన్నారు

ఉపాధ్యాయులందరూ జహీరాబాద్ పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల శిక్షణలో ఉన్నారు. మిడ్ డే మీల్స్ వాళ్లకు ఈ ఒక్కరోజు భోజనం తినిపించి పంపియమని చెప్పడం జరిగింది. తరగతులు ఈ ఒక్కరోజు ఉండవు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటాం.

\- శ్రీనివాస్ మండల విద్యాధికారి, ఝరాసంగం

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- గ్రామాలల్లో వున్నా వనరులన్నింటినీ వినియోగించుకోవాలి
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ భారతి హెూలికేరి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, తాగునీటి నివారణకు గ్రామాలల్లో వున్నా వనరులు వినియోగించుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ భారతి హెూలికేరి అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఆమె శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి హెూలికేరి మాట్లాడుతూ.. ఈ వేసవిలో ఎండలు ఎక్కువగా ఉన్నందున.. తాగునీటి సరఫరాకి అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని జనావాస ప్రాంతాలకు ప్రతీరోజు తాగునీటి సరఫరా అయ్యేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు.



ఎక్కడైనా మిషన్ భగీరథ నీళ్ల రాని, జనావాసాలకు పంచాయతీ బోరు మోటార్ల ద్వారా ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చర్యలు చేపట్టారా అని అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు మండలాల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు ప్రతిరోజు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సంప్ర దిస్తూ ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాల న్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఉన్నట్లు పత్రికల్లో వార్తలు వస్తే వెంటనే అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో తాగు నీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇస్తే వెంటనే.. సమస్య పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ.. జిల్లాలోని ఎనిమిది మున్సిపాల్టీలు, 26 మండలాల్లో సింగూర్ నుండి మంజీరా జలాలు అందజేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని అమీన్పూర్ తెల్లాపూర్ బొల్లారం మున్సిపాల్టీలకు మిషన్ భగీరథ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ద్వారా తాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్నట్టు చెప్పారు. జిలాలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం చేపట్టిన చర్యలను వివరించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు అందుబాటులో నుండి ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నియోజకవర్గ ప్రత్యే కాధికారులు, మండల ప్రత్యేక అధికారి, మిషన్ భగీరథ్ ఇం జనీరింగ్ అధికారులు, ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈల ము న్సిపల్‌ఈఈలు,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గుట్టలుగా పారిశ్రామిక వ్యర్థాలు

పట్టించుకోని సంబంధిత అధికారులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం పారిశ్రామిక వాడలో గల రసాయన పరిశ్రమల వ్యర్థాలను గుట్టలుగా పోస్తున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. రసాయన వ్యర్థాలను రాంకీ తరలించాల్సి ఉండగా.. వ్యయ ప్రయాసతో కూడుకున్న పని కావడంతో పరిశ్రమ యాజమాన్యాలు స్థానికులకు ట్రాక్టర్ల ద్వారా ఎక్కడపడితే అక్కడ గుట్టలుగా పోసి పర్యావరణానికి ముప్పు తెస్తున్నారు. తెల్లవారుజామున, అర్ధరాత్రి వేళల్లో దొంగ చాటుగా తెచ్చి పడవేస్తున్నారు. దాంతో ఆ వ్యర్థాల నుంచి వస్తున్న ఘాటైన వాసనలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వ్యర్థాలను పారబోస్తున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి రైతు వ్యతిరేకి..

అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-జోగిపేట

సీఎం రేవంత్‌రెడ్డి రైతు వ్యతిరేకి అని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో అందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని, సిఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ రైతు దీక్ష నిరసన కార్యక్రమాన్ని శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం పక్కన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చి హామీలను అధికారంలోకి రాగానే విస్మరించిందని ఆరోపించారు. యాసంగి పంటల సాగు నేపథ్యంలో కరెంటు కోతలతో, సాగుకు నీరు లేక రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా. ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదన్నారు. రైతులకిచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. అధికారంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యేలు, మంత్రులతో సహా గత ప్రభుత్వం కేసీఆర్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా బీఆర్ఎస్ నాయకులపై రాజకీయ విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వ కేసీఆర్ పరిపాలనలో రైతులకు కరెంట్, నీటి కష్టాలు లేకుండా కంటికి రెప్పల కాపాడుకున్నారన్నారు. బీడు బారిన తెలంగాణ భూములను సాగు భూములుగా మార్చిన రైతు బాంధవుడు కేసీఆర్ అని అన్నారు. అందోల్ నియోజకవర్గంలోని సింగూర్ ప్రాజెక్టు, తలెల్మ శ్రీ రేణుక ఎల్లమ్మ ఎత్తిపోతల పథకం నుండి రైతుల పంటల సాగుకు నీరు అందక ఎండు ముఖం పట్టి రైతు కంట కన్నీరే మిగిలిందన్నారు. రైతుల కష్టాలు గట్టెక్కేవరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ నిలుస్తుందన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల పై నిలదీస్తూ ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. ఇప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్ళు తెరవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లు నారాయణ, నాగభూషణం, మల్లికార్జున్, జిల్లా నాయకులు సాయికుమార్, లింగాగౌడ్, సిద్ధన పాటిల్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్, వీరప్ప, వినోద్, శివకుమార్, నర్సింలు, మాజీ ఎంపీపీ రామ గౌడ్, మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు సార శ్రీధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అందోల్‌లో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తా

- దేశంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం
- జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో, 194 బూత్‌లో బీజేపీ జెండాలను శనివారం ఆవిష్కరింపజేశారు. అనంతరం వార్డు ప్రజలతో కలిసి టిఫిన్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందోల్, నారాయణఖేడ్ ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగా ఉన్నాయని, వాటిని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ఇదివరకే పరిశ్రమలు వచ్చాయని, సుమారుగా 3 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయని గుర్తు చేశారు. గతంలో జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో అనుకున్నంత స్థాయిలో అభివృద్ధి జరగలేదని, రాబోయే ఎన్నికల తర్వాత ప్రధాని మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తానని ధీమా వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధి లోకి రావాలంటే కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనన్నారు. ప్రధానిగా నరేంద్ర మోడీ ఎన్నిక కావడం ఖాయమన్నారు. ప్రజలు బీజేపీపై విశ్వాసంతో ఉన్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అసెంబ్లీ కన్వీనర్ మరం చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. ప్రభాకర్ గౌడ్, జిల్లా ఐటి, నాయకులు జగన్మోహన్, సుజిత్, జగదీశ్వర్, ఆగ్నెస్ కో జిల్లా ర సుమన్, పట్టణ పార్టీ అధ్యక్షులు శివశంకర్, మాజీ కౌన్సిలర్ గాజుల నవీన్, నాయకులు మనయ్య, ఆంజనేయులు, కదాల రాములు, రాజు, అనిల్ కుమార్, సురేష్, భూమయ్య, మహిళా నాయకురాలు నిర్మల, తదితరులు పాల్గొన్నారు.



తుక్కుగూడకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బహిరంగ సభకు బొల్లారం మున్సిపాల్టీ నుంచి దాదాపు 1000 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని చంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ గోపాలమ్మ, చంద్రయ్య, స్థానిక నాయకులు పి.లక్ష్మరెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి , కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జనజాతర బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నేతలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

జోగిపేట : మున్సిపల్ కౌన్సిలర్ శంకరంపేట సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తుక్కుగూడకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక హనుమాన్ చౌరస్తాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. నాయకులు చిట్టిబాబు, నాగరాజు, మధు, రాజశేఖర్, వెంకటేశం, రంగా సురేష్, ప్రవీణ్, ప్రదీప్ గౌడ్, దుర్గేష్, చందర్, శ్రీను, కృష్ణ, శరత్ బాబు, శ్రీనివాస్ గౌడ్, రవి, రాజు తరలివెళ్లారు.

గుమ్మడిదల : తుక్కుగూడ జనజాతర సభకు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. వెళ్లిన వారిలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, అంజనేయులు గౌడ్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మండలి తులసి దాసు, జిల్లా యువ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఎం నరేందర్ రెడ్డి, సిహెచ్ రామాగౌడ్, ఆంజనేయులు, శ్రీను తదితరులు ఉన్నారు.

మునిపల్లి : తుక్కుగూడ భారీ బహిరంగకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.పార్టీ మండలాధ్యక్షుడు సతీష్‌కు మార్, ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, ప్రదీప్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

జిన్నారం : మండలం నుంచి తుక్కుగూడ కాంగ్రెస్ సభకు జిన్నారం ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ , ఉపాధ్యక్షులు మాదారం కలాలి రాజు గౌడ్, జిన్నారం ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, శివరాజ్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి.













శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల పరిధి బస్వాపూర్ పరిసరాల్లో సహజ సిద్ధంగా వెలిసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు రాజు శర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ప్రత్యేక అర్చనలు భక్తులతో కలిసి చేపట్టారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ వేద పండితులు శాలువాతో సన్మానించారు. భక్తులు స్వామి వారికి పట్టు వస్త్రాలు ఓడిబియ్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తలారి మల్లేశం, కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ నరసింహారెడ్డి, రాజిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటా

- దాడిగా రాజేందర్

నవతెలంగాణ-నర్సాపూర్



మెదక్ లోక్ సభ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని నర్సాపూర్ మండల పరిధిలోని అహ్మద్ నగర్ గ్రామానికి చెందిన దాడిగా రాజేందర్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేస్తానన్నారు. ఇప్పటివరకు మెదక్ ఎంపీగా గెలుపొందిన నాయకులు ఈ ప్రాంతంలో ప్రజలను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. తనకు మెదక్ ఎంపీగా అవకాశం ఇస్తే మెదక్ జిల్లాను అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. తాను సర్పంచ్‌గా ప్రజలకు అనేక సేవలు చేసిన అనుభవం ఉందని ప్రజల బాధలు కష్టాలు తెలిసిన వ్యక్తినన్నారు. తాను బహుజనవాదిగా మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటున్నందున బహుజనులందరూ తనను ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు.

త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-నర్సాపూర్

గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం తాగునీటి ఎద్దడి నివారణకు చేపడుతున్న ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శనివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోరపట్ల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటును కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. అనంతరం నర్సాపూర్ మండలంలోని లింగాపూర్, రుస్తుంపేట గ్రామాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేసవి కాలంలో త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయంతో పని చేస్తూ త్రాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు బోర పట్ల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటు ద్వారా నర్సాపూర్ నియోజకవర్గంలో 496 గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని, నీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగు నీటి సరఫరా కోసం సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నందున శుద్ధి చేసిన మిషన్ భగీరథ ద్వారానే ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోనూ చివరి నివాస ప్రాంతం వరకు నీరు చేరేలా చూడాలన్నారు. సంక్షోభ సమయంలోనే మన పని తీరు పరీక్షకు గురవుతుందని చెప్పారు. స్థానికంగా ఉన్న ఇతర నీటి వనరులు వినియోగించాలని తెలిపారు. వ్యవసాయ ఆధారిత బోర్‌వెల్స్



ఎన్ని ఉన్నాయో గుర్తించి సిద్ధం చేసుకోవాలన్నారు. మిషన్ భగీరథలో అందుబాటులో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సాంకేతిక సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు పని చేస్తూ డిమాండ్ మేరకు అవసరమైన నీరు గ్రామీణ ప్రాంతాలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రణాళిక బద్ధంగా నీటి సరఫరా చేయాలని వివరించారు. అనంతరం లింగాపూర్ రుస్తుంపేట గ్రామంలో ఇంటింటికి తిరిగి తాగునీటి కొరత ఏమైనా ఉన్నదా మిషన్ భగీరథ నీరు ఏ సమయంలో వస్తుంది, గ్రామంలో ప్రజలను నీటిసరఫరా తీరును అడగగా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు కలెక్టర్ ఓవర్‌హెడ్ ట్యాంకులను, బోర్లను పరిశీలించి నీరు ప్రజలకు తగినంతగా సరఫరా చేస్తున్నారా అని కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరా అనివార్య కారణాల వలన నిలిచిపోతే ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నీటి



సరఫరాలో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలన్నారు. త్రాగునీటి సరఫరాలో ఏర్పడే ఇబ్బందులు వెంటనే తెలియజేయాలని, సమస్య తీవ్రత పెరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న నీటివనరులు, బోరు బావులను తక్షణమే మరమ్మతులు చేయించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో ప్రతిరోజు పర్యటించి సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. నీటి ఇబ్బందులు రాకుండా పక్కా ప్రణాళికతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారి కమలాకర్, ఇంట్రా సంపత్ కుమార్, నర్సాపూర్ ఎంపీడీవో మధులత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం పనులతో నస్కల్ రోడ్డు

- రోడ్డు పూర్తి కానే లేదు అప్పుడే గుంతలు
- నాణ్యతతో కూడిన రోడ్డు వేయాలని నస్కల్ గ్రామస్తుల వేడుకోలు

నవతెలంగాణ-నిజాంపేట



గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.65 కోట్లతో నిజాంపేట మండల కేంద్రం నుంచి నస్కల్, రాంపూర్, నందగోకుల్, చల్మెడ కమాన్ వరకు బిటి రోడ్డు మంజూరు చేయడం జరిగింది. గత సంవత్సరం జూన్ మాసంలో పనులు ప్రారంభించినప్పటికీ నేటికీ పూర్తి చేయకపోవడమేమిటని గ్రామస్తులు పలువురు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు పనులు పూర్తి కానేలేదు అప్పుడే రోడ్డు సైడ్ కుంగుతున్నది. గుంతలు పడుతూ వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం వందల కొద్ది వాహనాలు రోడ్డుపై వెళ్తుంటాయి రోడ్డుపై పడిన గుంతలలో వాహనాలు పడిపోయే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే బీటీ రోడ్డు వేసేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

ముస్లింలకు బట్టలు పంపిణీ చేసిన నవీన్ గుప్తా

నవతెలంగాణ-నర్సాపూర్



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రమైన శివంపేటలో ముస్లిం సోదరులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా బట్టలను పంపిణీ చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వరాల గణేష్, షేక్ అలీ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

జోరుగా ఉపాధి హామీ పనులు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలోని చింతలకుంటలో ఉపాధి హామీ కూలీలు దాదాపు 120 మంది వరకు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు తెలిపారు. ఉపాధి కూలీలు మాట్లాడుతూ ఆరు వారాల నుంచి ఉపాధి హామీ కూలీల డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఓఆర్ఎస్ ప్యాకెట్లను త్రాగే నీరును కూలీలకు అందించడం జరుగుతుందని సౌకర్యాలు బాగానే ఉన్నప్పటికీ కూలీ డబ్బులు మాత్రం రావడం లేదని కూలీలు అన్నారు. ఎండలు విపరీతంగా ఉండడం వల్ల వేరే పనులకు ఎక్కడికి వెళ్లలేక పోతున్నామని ఉపాధి పనులు మాత్రమే చేస్తున్నామన్నారు. నిత్యావసర వస్తువులను కొనుక్కుందామంటే చేతిలో చిల్లి గవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఉపాధి కూలీల డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

నర్సరీని సందర్శించిన డీఆర్డీవో

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని నర్సరీని శనివారం డీఆర్డీవో శ్రీనివాస్ రావు సందర్శించారు. గ్రామ పంచాయితీ నర్సరీ ని సందర్శించి కార్యదర్శికి సలహాలు సూచనలు చేశారు. ప్రతి రోజు గడ్డిని తొలగించాలని, వేసవికాలం దృష్ట్యా ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరు పోయాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, ఎంపీఓ నరేష్, టీ ఏ రాజేశ్వర్‌లు ఉన్నారు.

లక్ష రూపాయలను సీజ్ చేసిన పోలీసులు

నవతెలంగాణ-చేగుంట



చేగుంట పట్టణ కేంద్రం మక్కా రాజుపేట రోడ్డు అండర్ బ్రిడ్జి ఎన్‌హెచ్ 44 రోడ్‌లో శనివారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. చేగుంట నుంచి మక్క రాజుపేట వైపు వెళుతున్న బైక్‌పై వెళుతున్న పశుల స్వామిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద ట్యాంకు కవర్లో లక్ష రూపాయల నగదు లభించింది. నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ఆ నగదును చేగుంట ఎస్సై బాలరాజు సీజ్ చేశారు.

మాసాయిపేట వాణి అదృశ్యం

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన మాసాయిపేట నర్సింలు పెద్ద కూతురు వాణి (20) కనిపించకుండా పోయింది. వాణి డిగ్రీ రెండవ సంవత్సరం పూర్తి చేసి టైలరింగ్ చేస్తుంది. ఈ నెల నాలుగో తేదీన ఇంట్లో విందు జరిగిన అనంతరం అందరూ కలిసి డాబాపై నిద్రించారు. ఐదవ తేదీ ఉదయం తండ్రి నర్సింలు లేచి చూడగా పెద్దమ్మాయి మా సాయిపేట వాణి కనిపించలేదు. పక్కనే ఉన్న భార్యను నిద్ర లేపి అడిగాడు. వారి బంధువుల వద్ద కూడా వెతకారు. ఎక్కడా కనిపించకపోవడంతో శని వారం మాసాయిపేట నర్సింలు చేగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అనంతరం తమకు రుక్మాపూర్ గ్రామానికి చెందిన మధు అనే వ్యక్తిపై అనుమానం ఉందని పోలీసులకు తెలిపారు. స్థానిక ఎస్సై బాలరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం చంద్రాయపేట గ్రామానికి చెందిన తలారి సిద్దమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మృతురాలి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. దశదినకర్మకు 50 కేజీల బియ్యం, కొంత ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

- రైతు నిరసన దీక్షలో ఎమ్మెల్యే సునీతా రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి మండిపడ్డారు శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై మాట్లాడారు. రైతులు వేసిన పంటలు ఎండి అనేక ఇబ్బందులు పడుతుంటే ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎండిన పంటల లెక్కలను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటును అందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు కరువు కాటకాలతో అల్లాడుతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. లో వోల్టేజ్‌తో రైతుల పంటలు సక్రమంగా పారక ఎండిపోతున్నాయన్నారు. ప్రజల నుంచి ఓట్లు దండుకోవడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో అమలు కానీ పథకాలను ప్రవేశపెడుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మున్సిపల్ చైర్మన అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహీముద్దీన్, శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, నాయకులు చంద్రశేఖర్, పంబల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వఉంచిన రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ- దౌల్తాబాద్: అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సిద్దిపేట జిల్లా టాస్క్‌ఫోర్స్, దౌల్తాబాద్ పోలీసులు శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని పులిగారి ప్రశాంత్ గౌడ్ తన షాపులోని ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా నిల్వఉంచారని సమాచారం మేరకు దాడి చేసి 14.5 క్వింటాలు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వీరితోపాటు టాక్స్ స్పోర్ట్స్ సిబ్బంది మల్లేశం మహేష్ పాల్గొన్నారు.

దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు













నవతెలంగాణ-కౌడిపల్లి

రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ రైతులకు సూచించారు. శనివారం కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 410 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే అన్ని కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని రెండు రోజుల్లో అన్ని మండలాల్లో పిఎసిఎస్, మార్కెటింగ్, ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయన్నారు. బస్తాకి 40 కిలోల 300 జోకాలని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని విక్రయించినప్పుడే రైతులకు సరైన మద్దతు ధర వస్తుందన్నారు. రైతులు మాట్లాడుతూ గత సంవత్సరం లారీల కొరత కారణంగా చాలామంది రైతులు వరి ధాన్యం తరుగు పేరుతో మోసం చేయటం, పంపిన ధాన్యం మళ్లీ తిరిగి పంపించడంతో రైతులు నష్టపోయారన్నారు. ముఖ్యంగా రవాణా చార్జీలు ఎక్కువగా తీసుకుని రైతులపై భారం మోపడం తగ్గించాలని కలెక్టర్‌కు రైతులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏడిఏ పద్మ, నర్సాపూర్ క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్టర్ శంకర్ నాయక్, మహమ్మద్ నగర్ పిఎసిఎస్ ఈవో దుర్గా గౌడ్, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఏవో దివ్య, రైతులున్నారు.

నవతెలంగాణ- చేగుంట

పండించిన ధాన్యాన్ని దళారుల చేతిలో పెట్టి రైతులు మోసపోవద్దని ప్రత్యేక అధికారులు తహశీల్దార్ గియాస్ ఉన్నిసా బేగం, ఎంపీడీవో చెన్నారెడ్డిలు సూచించారు. చేగుంట మండలంలోని వడియారంతో పాటు 11 గ్రామాలలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఎపిఎం లక్ష్మి నరసమ్మతో కలిసి వారు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరధాన్యానికి గిట్టుబాటు ధర రూ.2203, సాధారణ గ్రేడ్ ధర రూ.2183 రైతులకు లభిస్తుందన్నారు. రైతుల పండించిన సరుకులను నాణ్యత ప్రమాణాలకనుగుణంగా శుభ్రపరచి ఎవరి కల్లాల దగ్గర వారే ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. కొనుగోలు అయిన తర్వాత రైతులు వారి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్, పట్టా పాస్ బుక్, సంబంధిత అధికారులకు అందజేయాలని, త్వరలోనే వారి డబ్బులు అకౌంట్లో పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు అమృత, కార్యదర్శి అనసూయ, సీసీలు రామస్వామి, పంచాయతీ కార్యదర్శి విజయపాల్ రెడ్డి, కొనుగోలు కేంద్రం ఇన్చార్జి యమునా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్

కొనుగోలు కేంద్రాలతో రైతులకు లబ్ధి చేకూరుతుందని సోమక్కపేట సొసైటీ సీఈఓ పోచయ్య అన్నారు. సొమ్మక్కపేట సొసైటీ కేంద్రం వద్ద సొసైటీ కేంద్రాన్ని ధాన్యం తూకం వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమక్కపేట్ ధాన్యము కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది నర్సింలు, దత్తు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- వెల్దుర్తి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని వెల్దుర్తి ఐకెపి శంకరయ్య రైతులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని ఐకెపి ఆధ్వర్యంలో 5 కొనుగోలు సెంటర్లను అక్కమ్మపల్లి (దామరంచ), చేరిలా (వెల్దుర్తి), మహమ్మద్ నగర్ తాండ, హక్కింపేట, బొమ్మారం, తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఐకెపిసిసిలు సత్యం యాదగిరి శ్రీనివాస్ గౌడ్ కిషన్ గ్రామ సంఘాలు ఆఫీస్ బేగం రైతులతో కలిసి సెంటర్‌లను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు ఆరుగాలం పండించిన ధాన్యం దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 22 0 3 బి గ్రేడ్ రకానికి 2183 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. ధాన్యం విక్రయించిన వారం రోజుల్లోగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.


నవతెలంగాణ-మనోహరాబాద్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్మాలని. దళారులను నమ్మి మోసపోవద్దని ఐకెపి అధికారులు రైతులకు సూచించారు. డీఆర్‌డీవో ఆదేశాలతో మనోహరాబాద్ మండలంలోని పర్కిబండ, లింగారెడ్డిపేట, కూచారం, రంగాయిపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర వస్తుందని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమైఖ్య కార్యదర్శి పద్మ, ఏపీఎం పెంటాగౌడ్, ఏఈవో సచిన్, సీసీ విజయలక్ష్మి, శోభారాణి, కార్యదర్శి భాస్కర్, గ్రామ సంఘం లీడర్లు, వీవోఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల వ్యాప్తంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. శేరిపల్లి గ్రామంలో నార్సింగి తహశీల్దార్ షేక్ కరీం ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా, మండల కేంద్రంలో పీడీ డీఆర్డీవో పీడీ శ్రీనివాస్ రావు తహశీల్దార్ సమక్షంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రాభించారు. అనంతరం తహశీల్దార్ షేక్ కరీం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశానుసారం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఐదు డీఆర్డీఓ ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాలను నార్సింగి, శేరిపల్లి, జప్తి శివనూర్, సంఖాపూర్, నర్సంపల్లిలలో ఏర్పాటు చేశామని, రైతులు తమ వడ్లను కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు వారు పండించిన ధాన్యాన్ని వారి వారి కల్లాల వద్దనే ఎండ బెట్టి కొనుగోలు కేంద్రానికి తేవాలన్నారు. వడ్లు విక్రయించే రైతులు తమ ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం, పట్టా పుస్తకం వెంట తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నరేష్, వ్యవసాయ అధికారిని దివ్య, వీఓఏ రామచంద్రం, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, ఐకేపీ ఏపీఎం అశోక్, సీసీ శంకర్, సీసీ సుల్తానా, కమిటీ సభ్యురాలు లక్ష్మి నరసమ్మ విశాలాక్షి, స్వప్న, అనురాధ, మల్లీశ్వరి రైతులు పాల్గొన్నారు.

జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు




నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తుక్కుగూడలో నిర్వహించిన జన జాతర సభకు శనివారం నర్సాపూర్ నియోజకవర్గంలో నుంచి భారీ ఎత్తున తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిల ఆధ్వర్యంలో భారీగా బయలుదేరి వెళ్లారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేశం, నవీన్ గుప్తా, మణిదీ, శ్రీనివాస్ గుప్తా, వినోద, షేక్ అలీ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి

10 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం శాయశక్తుల కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు గుర్తింపు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు తుక్కుగూడలో జరిగే జనజాతర సభకు మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టడం, ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటివరకు నాలుగు గ్యారంటీలు అమలు చేశామన్నారు. మిగతా రెండు గ్యారెంటీలు అమలు కోసం సన్నాహాలు సిద్ధమవుతున్నాయన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు, ఓడిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరటం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీలో గత పది సంవత్సరాలుగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీకి పట్టుకొమ్మల్లాగా నిలిచిన వారికి సముచిత స్థానం కల్పించినప్పుడే బాగుంటుందన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను





భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రఘు పటేల్, బాలా గౌడ్, గార్ల నర్సింలు, నగేష్, నరేష్, కృష్ణ రాములు, సయ్యద్ పాషా, రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోచయ్య, మల్లేష్, గౌరీ మల్లేష్, వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు తరలి వెళ్లారు.

నవతెలంగాణ-నార్సింగి

హైదరాబాదులోని తుక్కుగూడలో శనివారం జరిగే కాంగ్రెస్ పార్టీ "జన జాతర" భారీ బహిరంగ సభలో పాల్గొనడానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిల నాయకత్వం వర్ధిల్లాలని అన్నారు. పార్లిమెంట్ ఎన్నికలలో రాష్ట్రం నుంచి బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా తుడిచి పెట్టుకు పోవడం ఖాయమన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, నాయకుడు మైనంపల్లి హన్మంతరావుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాలరాజు గౌడ్, చిన్న కృష్ణ గౌడ్, నర్సా గౌడ్, వెంకట్ గౌడ్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
ఆదివారం | 07 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ

నవతెలంగాణ-చేర్యాల



ప్రజల యొక్క ఆర్థిక సమస్యలతో పాటు సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిఐటియు సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ పిలుపునిచ్చారు. సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే 34వ వర్ధంతి సందర్భంగా శనివారం చేర్యాల మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో రణదీవే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శోభ మాట్లాడుతూ కార్మిక వర్గ విప్లవం సాధించాలంటే భారతదేశంలో కులం ఆటంకంగా ఉందని, కుల సమస్యకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు చేర్యాల పట్టణ కన్వీనర్ రాళ్ల బండి భాస్కర్, నాయకులు కొంగరి వెంకట మావో, రాళ్ల బండి నాగరాజు, ముస్త్యాల ప్రభాకర్, ఆముదాల రంజిత్ రెడ్డి, బొంగోని భాస్కర్, రమ, లావణ్య, మేర్గోజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్లమెంట్ యుద్ధబేరిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బెజ్జంకి



కరీంనగర్ పట్టణంలోని దాసరి విజయ గార్డెన్ యందు నేడు నిర్వహించనున్న పార్లమెంట్ యుద్ధభేరి సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మానకొండూర్ నియోజకవర్గ నాయకుడు బోనగిరి ప్రభాకర్ శనివారం పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హజరవుతున్నారని, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హజరై విజయవంతం చేయాలని ప్రభాకర్ కోరారు. జిల్లా నాయకులు మేకల రవీందర్,యువజనాధ్యక్షుడు బిగుల్ల మోహన్,నాయకులు దీటీ బాలనర్స్,బోనగిరి ఆనంద్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల్లో కోటి తలంబ్రాల దీక్ష

నవతెలంగాణ -గజ్వేల్



తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కోటి తలంబ్రాలు దీక్షను నిర్వహిస్తున్నట్లు గజ్వేల్‌కు చెందిన రామకోటి రామరాజు తెలిపారు. శనివారం నిజాంబాద్ పట్టణంలో కోట గల్లీలో కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ కోటగల్లీలోని హనుమాన్ దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా నుండి 4భజన మండలాల నుండి వచ్చిన 200మంది భక్తులు గోటి తలంబ్రాల్లో పాల్గొని 3గంటల పాటు రామనామ స్మరణ చేస్తూ గోటితో ఓడ్లను ఒలిచి తలంబ్రాలు అందించినట్లు ఆయన తెలిపారు.

రిమ్మనగూడ గ్రామంలో టిఫిన్ బైటక్

నవతెలంగాణ- గజ్వేల్



బీజేపీ పిలుపుమేరకు గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించినట్లు మండల పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్ తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిమ్మనగూడ బూత్ అధ్యక్షులు నవీన్ . శ్యాం మండల ఉపాధ్యక్షులు భీం కుమార్ రిమ్మనగూడ శక్తి కేంద్రా ఇన్చార్జి షణ్ముఖ మండల ప్రధానకార్యదర్శి వెంకటేష్ నవీన్, మండల ఉపాధ్యక్షులు కూమర్, మండల కార్యదర్శి రాజు అరవింద్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్, యువ మోర్చ మండల అధ్యక్షులు సాయికిరణ్, మండల నాయకులు బాస్ రాజు, శివప్రసాద్, నవీన్, చందు, శివగలుకనకయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

- గుగ్గిల్ల మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే కవ్వంపల్లి
- మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బెజ్జంకి



చెక్ డ్యాం వల్ల ఇబ్బందులు పడుతున్న రైతులకు, గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇటీవల మృతి చెందిన గ్రామ పంచాయతీ కార్మికురాలు బోయిని సారవ్వ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.నాయకులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,చెప్యాల శ్రీనివాస్,తిప్పరవేణి బాబు,రంగోని రాజు,రావుల నర్సయ్య,బోయిని ప్రశాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తత స్థాయి సమావేశం

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం సిద్ధన్నపేట శ్రేష్ఠ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు జరుగుతుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్ తెలిపారు.మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ, మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామిరెడ్డి హాజరయ్యే సమావేశానికి నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-నంగునూరు



మండల కేంద్రమైన నంగునూరు బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. శ్రీ బాలాజీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఆటో యూనియన్ అధ్యక్షుడు బీన బోయిన మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆటో యూనియన్ సభ్యులు హాజరయ్యారు.

వందరోజుల కాంగ్రెస్ పాలన బేష్

- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ -గజ్వేల్



వందరోజుల కాంగ్రెస్ పాలన విజయవంతంగా ముందుకు సాగుతుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు కార్యకర్తలతో కలిసి బయలుదేరే ముందు ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలో కొన్ని అమలు చేశామని మరికొన్నిటిని అమలు చేస్తామని ఆయన అన్నారు. వంద రోజులకే ప్రతిపక్షాలు పదవి కోల్పోయి తికమక పడుతున్నాయి అని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కరెంటును సాగునీరు అందిస్తున్నామన్నారు. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన చెప్పారు. మోడీని నమ్మే పరిస్థితి లేదని రాష్ట్రంలో కేసీఆర్ ను నమ్మే పరిస్థితులు లేవన్నారు. మెదక్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, నక్క రాములు గౌడ్, రాజు, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- చేర్యాల సిఐ ఎల్ శ్రీను

నవతెలంగాణ-మద్దూరు



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మూఢనమ్మకాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని చేర్యాల సిఐ ఎల్ శ్రీను అన్నారు, శుక్రవారం రాత్రి మండలంలోని సలాక్ పూర్, గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల, మూఢనమ్మకాల పట్ల, భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశపెట్టిన సి విజిల్ యాప్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ ఎల్ శ్రీను మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో మూఢనమ్మకాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయన తెలిపారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ, హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి గౌడు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షునిగా మేక మల్లేశం

నవతెలంగాణ-మద్దూరు



కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షునిగా గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన మేక మల్లేశంను నియమించినట్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మేక మల్లేశం, మాట్లాడుతూ తనపై నమ్మకంతో మద్దూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా, తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జనగామ డిసిసి అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జీతాల కోసం ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట కార్మికుల నిరసన

- సోమవారంలోగా చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో విరమణ

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలను ఇప్పించాలని బిఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు దబ్బేట ఆనంద్ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం ఆస్పత్రి ముందు బిఎఫ్‌టియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. సిద్దిపేట జిల్లా కన్వీనర్ శివరాత్రి శ్రీనివాస్‌తో కలసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్, ఉద్యోగ కార్మికులు సుమారు150 మంది ఉన్నారని, వారికి నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతభత్యాలు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెండింగ్లో ఉన్న జీతాలు విడుదల చేయాలని, ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, అయినా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల చేయలేదని అన్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ విమల తామస్ స్పందించి పెండింగ్ లో ఉన్న జీతభత్యాలను సోమవారం సాయంత్రం లోపు పడేవిధంగా చూస్తామని ఫోన్ లో మాట్లాడి చెప్పడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంటులో సీపీఐ (ఎం) ను గెలిపించాలి

- సిపిఐ (ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

నవతెలంగాణ-చేర్యాల



వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజా సమస్యలకై పోరాడే సిపిఐ (ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ను భువనగిరి పార్లమెంటులో గెలిపించాలని ఆ పార్టీ చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో కోరారు. మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో పార్టీ జనరల్ బాడీ సమావేశం శనివారం పండుగ యాదగిరి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వెంకట మావో పాల్గొని మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలలన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రజలపై అనేక భారాలు మోపుతూ భారతదేశాన్ని మతతత్వం పేరుతో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, బౌద్ధులు, సిక్కులు తదితర మతస్తులు అన్నదమ్ముల కలిసి ఉండి ఆప్యాయతంగా జీవిస్తుంటే ఓర్వలేక మతాలు, కులాల మధ్యన చిచ్చులు రేపుతూ ప్రజలను విడగొట్టి మైనార్టీ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి మరొకసారి ఎన్నికల్లో అధికారాన్ని చేపట్టాలని చూస్తున్నదని, ఈ నీచమైన రాజకీయాలకు తావివ్వకుండా శ్రమజీవులంతా కులాలతో, మతాలతో సంబంధం లేకుండా ఒక్కటై మతోన్మాదులను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్,బొడిగం నర్సిరెడ్డి, శీర్ల లక్ష్మయ్య మల్లయ్య, ఇమ్మడి పెంటయ్య,మేడిపల్లి బిక్షపతి, శీర్ల రవి,నర్సింహులు,గుడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

- ముండ్రాయి గ్రామంలో వరి క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ-నంగునూరు



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ముండ్రాయి గ్రామాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు శనివారం సందర్శించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం - ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల ఆధ్వర్యంలో నంగునూరు మండల వ్యవసాయ శాఖ సహాయంతో గుండెల్లి రాజయ్య వ్యవసాయ క్షేతంలో క్షేతస్థాయి పర్యటన చేశారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ నుంచి డబ్ల్యూజీఎల్ -1537 చిరు సంచిని అందజేశారు.ఈ రకం వంగడం గుణాలు, కాండం, కుళ్ళు తెగులు, అగ్గి తెగులను తట్టుకుంటుందని తెలిపారు. ఈ రకం పంట కాల పరిమితి 125 రోజులని చెప్పారు. జేజీఎల్-24423 రకంతో పోల్చితే 8-10 శాతం ఎక్కువ దిగుబడిని గమనించారు. ఈ రకం వానకాలం, యాసంగికీ అనుకూలమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాధికారి శివప్రసాద్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్తలు సతీష్, చంద్ర, వెంకన్న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్తలు పల్లవి, విజయ్, మండల వ్యవసాయ అధికారి గీత, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు అశోక్, మీరాబాయి, ప్రేమ్ సాగర్, సాయి వర్మ, శిరీష, రేఖ, వరుణ్ వర్మ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం











నవతెలంగాణ - సిద్దిపేట

దేశం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రధాని మోడీ వెంటే జనం ఉన్నారని బిజెపి సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని నాసర్ పురా 31వ వార్డులోని 111 వ బూత్ లో శ్రీకాంత్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు వేముల శేఖర్, నాయకులు నిమ్మల దేవయ్య, బాషా శ్రీకాంత్, మండల హరికిషన్, మూల రాజిరెడ్డి, దాసరి శ్రీనివాస్, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ- దౌల్తాబాద్

దౌల్తాబాద్‌తో పాటు ఆయా గ్రామాలలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సర్వగారి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నిస్వార్థంతో ప్రజల పక్షాన నిలబడిన పార్టీ బిజెపి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కుమ్మరి నరసింహులు బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు పోతరాజు కిషన్ ,మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి స్వామి, ముఖ్యం గారి సతీష్, ముత్యాల శ్రీనివాస్, బోరింగ్ శ్రీనివాస్, తుమ్మల గణేష్, గుండెకాయ సత్యనారాయణ, దీపాయంపల్లి స్వామి, బోట్క లక్ష్మణ్, ఉప్పరపల్లి రాజా గౌడ్, రాములు

నవతెలంగాణ- గజ్వేల్.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా జెండాను గజ్వేల్ పట్టణ బీ జే పీ ప్రధాన కార్యదర్శి ఐల మహేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమాలు తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీ జే పీ నాయకులు సందీప్ కుమార్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నంగునూరు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఆవిష్కరించారు. మిఠాయిలు స్వీట్లు పంచిపెట్టారు.బూత్ కమిటీ సభ్యులతో టిఫిన్ బైటెక్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లపురెడ్డి రజినీకర్ రెడ్డి,కుమార స్వామి, తిరుపతి రెడ్డి, బండి సతీష్, కష్ణ,రజినీకర్, తిరుపతి, ప్రతాప్ రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

సిద్దిపేట రూరల్ మండల కేంద్రంలోని రాఘవాపూర్ మండల కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు అన్నసరం సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. టిఫిన్ బైటక్ అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి నవీన్, సీనియర్ నాయకులు రాజు , సోషల్ మీడియా కన్వీనర్ సురేష్, కమ్మ శ్రీను, లింగాల జనార్ధన్ రెడ్డి , కనకయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లాలో సంచరిస్తున్న దొంగల ముఠా
- దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్

నవతెలంగాణ-దౌల్తాబాద్



గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా దొంగతనాలు అధికమయ్యాయని, మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ వ్యక్తులు దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలు ఇంట్లో నిద్రపోయి ఉన్నప్పుడు, ఉబ్బరాన్ని తట్టుకోలేక తలుపులను తీసి ఉండడం చాలా ప్రమాదకరం అలాంటప్పుడు గ్రామాలలో ఎక్కువ శాతం దొంగతనాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. ఆరు బయట తప్పనిసరిగా పడుకునే పరిస్థితి ఏర్పడినప్పుడు ఆభరణాలు ,డబ్బులను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. మీరు ఎవరైనా ఇంటిని తాళం వేసి వేరే గ్రామానికి వెళ్ళినట్లయితే మీ ఇంట్లోని విలువైన వస్తువులను మీతో పాటు తీసుకెళ్లండి , డబ్బులు మాత్రం అందుబాటులో ఉన్న బ్యాంకులో జమ చేసుకోవాలన్నారు. మిత్రులకు, పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. మండల వ్యాప్తంగా గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. దొంగలు నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకున్న ప్రాంతానికి వెళ్లడం లేదన్నారు.

ఘనంగా పాఠశాల 30వ వార్షికోత్సవం



నవతెలంగాణ - కొండపాక: కొండపాక మండల కేంద్రంలోని సాయి పబ్లిక్ స్కూల్ 30వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ముందుగా పాఠశాల కరెస్పాండెంట్ దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో ముందుకుసాగితే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థుల నృత్యాలను తిలకిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరి చారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల కరెస్పాండెంట్ బహుమతులు ప్రధానం చేశారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో బీటీ రణధీవే వర్ధంతి

నవ తెలంగాణ- గజ్వేల్



ప్రజల ఆర్థిక సమస్యలతో పాటు సామాజిక అణిచివేత వ్యతిరేకంగా ఉద్యమించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే 34వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రంగారెడ్డి, రవి, మహేందర్ రెడ్డి, రాజు, లింగం, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-గజ్వేల్



వేసవి కాలంలో విద్యార్థులు జాగ్రత్త తీసుకోవాలని ప్రజ్ఞాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ సూచించారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా విద్యార్థులకు వడదెబ్బ నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గొడుగు గాని, నెత్తికి టోపీ పెట్టుకుని లేదా రుమాలు చుట్టుకుని బయటకు రావాలన్నారు. ఎండల నుండి వచ్చినప్పుడు తల తిరుగుట గాని,తలనొప్పి, వామిటింగ్స్ లాంటి లక్షణాలు కనబడితే. ఓఆర్ఎస్ప్యాకెట్లు తాగిన తర్వాత డాక్టర్ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటమ్మ, ప్రేమలత, భాగ్యమ్మ, కుక్ కమ్ హెల్పర్స్ లక్ష్మీ కళ్యాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలి

- ప్రిన్సిపాల్ సామలేటి బుచ్చిబాబు

నవతెలంగాణ- సిద్దిపేట రూరల్



మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం చేశామని విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి రావాలని ప్రిన్సిపాల్ సామలేటి బుచ్చిబాబు అన్నారు.తెలంగాణ ఆదర్శ పాఠశాల ఆరో తరగతి మరియు ఏడు, ఎనిమిది, తొమ్మిది, పద వ తరగతిలో ఖాళీలు ఉన్న సీట్లకు ప్రభుత్వం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుంది. విద్యార్థులకు హాల్ టికెట్ నెంబర్లు పంపడం జరిగిందన్నారు. ఆరవ తరగతి విద్యార్థులకు ఆదివారం రోజున ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,ఏడు, ఎనిమిది, తొమ్మిది, పద వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు గాను మధ్యాహ్నం రెండు నుండి నాలుగు గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రానికి ఎలాంటి ఎల్రక్టానిక్ వస్తువులను అనుమతించబడవని డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు.

తుక్కుగూడకు సభకు తరలి వెళ్లిన కార్యకర్తలు

నవతెలంగాణ-సిద్దిపేట



టీపీసీసీ సెక్రెటరీ గాడపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తుక్కుగూడ జన జాతరకు ఎన్ఎస్‌యుఐ, కాంగ్రెస్, యూత్, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సిద్దిపేట నియోజకవర్గం నుండి సుమారు 50 వాహనాల్లో 500 మంది కార్యకర్తలు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించినట్లు ఎంపీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు మరిన్ని పథకాలు అందుతాయని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి ప్రజల్ని విభజించి పాలిస్తుందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, చందు, దిలీప్ కుమార్, వెంకటరెడ్డి, వీరారెడ్డి, అఖిల్ గౌడ్, ప్రకాష్, రాజు, విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ- గజ్వేల్



అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల పంటలు ఎండిపోతున్నా నీటిని వదలడం లేదని ఆయన అన్నారు. ఒకే విడతలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు.గజ్వేల్ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎక్కడ కూడా వరి ఎండిపోలేదని ఆయన చెప్పారు. సాగునీరు అందక నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 25 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అధికారంలో కరెంట్ కోతలు చూస్తున్నాం

- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు దీక్ష



నవతెలంగాణ-సిద్దిపేట

పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం ఎంతో చేసిందని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక పూర్తిగా విఫలం అయ్యిందని, కాంగ్రెస్ అధికారంలో కరెంట్ కోతలు చూస్తున్నామని బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్ళు, కరెంట్ అందించడం లేదని, రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చేసింది కేసీఆర్ అని అన్నారు. వంద రోజుల్లో మళ్ళీ పాత రోజులను తెచ్చింది కాంగ్రెస్ అని, నాడు కరెంట్ పోతే వార్త, ఇప్పుడు కరెంట్ ఉంటే వార్త అన్నారు. రాష్ట్ర రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఉందన్నారు. రాజకీయ కారణాలు చూపి రైతులకు నీళ్ళు ఇవ్వడం లేదన్నారు. పొలాలకు తక్షణం నీళ్ళు ఇవ్వాలని, ఆ సోయి ప్రభుత్వానికి లేదన్నారు. తాగు, సాగు నీరు ఇవ్వడం లేదని, ప్రజల సంక్షేమం గురించి పాలకులు ఆలోచించాలన్నారు. కాళేశ్వరం 300 పిల్లర్లలో ఒకటో, రెండో కుంగితే కారణాలు చెప్పి పొలాలు ఎండగొడుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు భూపేష్, రాధాకృష్ణ శర్మ పాల్గొన్నారు.

హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవ తెలంగాణ-సిద్దిపేట

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో బీఎస్పి పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మద్దెల నర్సింహులు తన అనుచరులతో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ సిద్దిపేట ప్రజలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. క్లీనెస్ట్ మున్సిపాలిటీ మన సిద్దిపేట దేశంలోనే రికార్డు నెలకొల్పిందన్నారు. మన వెటర్నరీ కాలేజి రద్దు చేసి కొడంగల్ తీసుకు వెళ్తున్నారన్నారు. ఎంపీగా వెంకట్రామ రెడ్డిని గెలిపించి వారికి బుద్ధి చెప్పాలన్నారు. ఒక్క ఓటు మన బస్తీలో బిజెపికి వెళ్లొద్దన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ గెలవబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి , నాయకులు రాజనర్సు, సువర్ణ లక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-మర్కుక్

ఈ సీజన్ నుండి ఓటిపితో పాటు నూతనంగా ఐరీష్ విధానంలో రైతుల వివరాలను తీసుకోవడం జరుగుతుందని ఐకెపి సిసి రమేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని శివారు వెంకటపూర్ గ్రామంలో ఐకెపి అధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి మహిళలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అమ్మి ,ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందాలన్నారు. ప్రభుత్వం వరి మద్దతు ధర గ్రేడ్ ఏ 2203, సాధారణ గ్రేడ్ 2183 కల్పిస్తుందన్నారు..ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు,హమాలీలు, గ్రామస్థులు,తదితరులున్నారు.

వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

వేసవి కాలంలో గ్రామాల్లో ఆకతాయి యువకులు చోరీలకు పాల్పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని ఆయా మండలాల్లో గత వారం రోజుల నుంచి దొంగతనాలు జరుగుతున్నాయని, కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేసవికాలం లో ఇంటిలో ఇబ్బంది ఉండటం వలన తలుపులు తెరిచి వేసి పడుకుంటారని, అప్పుడు దొంగలు పడడానికి అవకాశం ఎక్కువ ఉందన్నారు. గ్రామంలో ఎవరైనా ఇంటికి తాళం వేసి వేరే గ్రామానికి వెళ్ళినట్టయితే విలువైన వస్తువులను మీతో పాటు తీసుకెళ్లాలని, డబ్బులను బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలన్నారు.

అప్పుల బాధతాలలేక రైతు ఆత్మహత్య



నవతెలంగాణ- కొల్చారం

అప్పుల బాధ తాళలేక ఓ రైతు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన బాంచ మహేందర్ (35) ఇంటి ముందు గల రేకుల షెడ్డులో శనివారం ఉదయం ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు మృతునికి రెండు ఎకరాల వ్యవసాయ పొలం ఉండగా దానిలో వరి పంట సాగు చేశారు. భూగర్భ జలాలు అడుగంటడంతో పంట పూర్తిగా ఎండిపోయింది. దీంతో సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలనే బెంగతో గత వారం రోజులుగా మనస్థాపానికి గురయ్యాడు. ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య సునీత ఒక కుమారుడు కూతురు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య



నవతెలంగాణ-మనోహరాబాద్

ప్రేమించిన అమ్మాయికి వేరే వ్యక్తితో పెళ్ళి చేశారనే మనస్థాపానికి గురైన యువకుడు తాగుడుకు బానిసై ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మనోహరాబాద్ మండలం కాళ్ళకల్‌లో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు. మృతుడి తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మండలంలోని కాళ్ళకల్ గ్రామానికి చెందిన బ్యాగరి స్వామికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. కాగా చిన్న కొడుకు ప్రశాంత్ (24) గ్రామంలోనే ఒక ప్రైవేటు పరిశ్రమలో పనులు చేస్తూ తండ్రి వద్దే ఉంటున్నాడు. కాగా శనివారం స్వామి తన భార్య తో కలిసి అల్లీపూర్‌లో ఉంటున్న తన కూతురు వద్దకు వెళ్లినట్టు తెలిపారు. అక్కడికి కొడుకు ప్రశాంత్ కూడా వచ్చినట్టు తెలిపారు. అనంతరం ప్రశాంత్ సాయంత్రం వరకు తిరిగి బైక్‌పై కాళ్ళకల్‌కు తిరిగి వచ్చినట్టు తెలిపారు. అనంతరం తండ్రి, తల్లి ఇద్దరు రాత్రి 10.30 గంటల సమయంలో ఇంటికి రాగా ముందు ఉన్న హాలులో చీరతో ఉరివేసుకుని ప్రశాంత్ ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారు. ఇతరుల సహాయంతో కిందకు దింపి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. తన కొడుకు ప్రశాంత్ మేడ్చల్‌లో ఎవరో అమ్మాయిని ప్రేమించాడని వారి కుటుంబ సభ్యులు ఒప్పుకోకపోవడంతో పాటు ఆ అమ్మాయికి వేరేవారితో పెళ్ళి చేశారు. దాంతో ప్రశాంత్ మనస్థాపానికి గురై తాగుడుకు బానిసై బాధపడుతండేవాడని తెలిపారు. దాంతోనే ప్రశాంత్ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్టు మృతుడి తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మల్లన్న జాతర ఆఖరి వారానికి భారీ బందోబస్తు



నవతెలంగాణ-కొమురవెల్లి

మల్లన్న జాతర ఆఖరివారం అగ్నిగుండాల కార్యక్రమానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చేర్యాల సిఐ ఎల్ శ్రీను తెలిపారు. శనివారం తోట బావి ప్రాంగణంలో అగ్నిగుండాల ఏర్పాట్లను, భక్తులు నడిచే క్యూలైన్లు, అందుకు ఏర్పాటు చేసిన భారీ కేడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మల్లన్న జాతర ఆఖరి వారానికి వచ్చే భక్తుల కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు 250 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఎంపీడీవోకు వినతి



నవ తెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికు లకు వెంటనే వేతనాలు చెల్లించా లని శనివారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు హుస్నాబాద్ ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులకు జీతాలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. వెంటనే నిధులు విడుదల చేసి కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు చెంచల ఎల్లన్న, మండల నాయకులు సతీష్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-తొగుట

గ్రామ పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు కాసర్ల యాదగిరి అన్నారు. శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల పరిధిలో పని చేస్తున్న గ్రామపంచాయతీ, పారిశుధ్య కార్మికులకు గత 3 నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికులకు వేతనాలు వస్తే కానీ వారి ఇల్లు గడవనీ పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు లింగం, ప్రశాంత్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-మర్కుక్ : మండల కేంద్రమైన మర్కుక్‌లో బిజెపి మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, బీజేపీ 44వ ఆవిర్భావ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామా ల్లో భారతీయ జనతా పార్టీ గ్రామ బూత్ అధ్యక్షుల అద్వర్యంలో ఆవిర్భావ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు గంధమల చంద్రం, బీజేవైఎం మర్కుక్ మండల జనరల్ సెక్రెటరీ కొండ బాలకృష్ణ. దేశమైన రామాంజనేయులు. పెద్ద గిల్క కృష్ణ. బిమరి శ్రీకాంత్. గుర్రాల కరుణాకర్. ఎర్రబాగు. సుభాష్. కమ్మరి నరసింహ చారి. దేశమైన బాబు. తదిరులున్నారు.

నోట్ల కట్టలతో వచ్చే పార్టీలను ఓడించి బుద్ధి చెప్పాలి

- బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లను ఓడించాలి
- ప్రజా సమస్యల పై పోరాడే వ్యక్తి జహంగీర్
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ - కొమురవెల్లి

నోట్ల కట్టలతో వచ్చే పార్టీలను ఓడించి బుద్ధి చెప్పి ప్రజా సమస్యలపై పోరాడే భువనగిరి పార్లమెంట్ సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కోరారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రాంసాగర్‌లో తాజా మాజీ సర్పంచ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాడూరీ రవీందర్ అధ్యక్షతన పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మల్లారెడ్డి మాట్లాడారు. దేశ, రాష్ట్ర రాజకీయాలను బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు పూర్తిగా భ్రష్టు పట్టించాయని ఎన్నికల్లో డబ్బులు పంచి ఓట్లు కొని అధికారంలోకి రావాలని చూస్తున్నాయన్నారు. అలా గెలిచిన పార్టీలు సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తాయని ప్రశ్నించారు. ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చుపెట్టి వేల కోట్ల ప్రజల సొమ్మును దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో బెదిరించి మరోమారు అధికారంలోకి రావాలని సర్వశక్తులు ఒడ్డుతోందని మోడీకి చురకలు అంటించారు. రాష్ట్రాన్ని పదేళ్లు పరిపాలించిన కేసీఆర్ తెలంగాణ ప్రజల సంపదను దోచుకున్నారని ఆరోపించారు. దాని ఫలితమే పాలకులు జైళ్ళ పాలు అవుతున్నారని కెసిఆర్ కుటుంబాన్ని పరోక్షంగా విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు అబద్ధాలు చెప్పి గెలవాలని చూస్తుందని, రాష్ట్ర ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారని అన్నారు. నీతి నిజాయితీకి మారుపేరైన భువనగిరి పార్లమెంట్ సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, బండ కింది అరుణ్ కుమార్, నాయకులు తాడూరు మల్లేశం ,నీల బిక్షపతి, తాడూరు సరేష్, దాసరి మహేష్, చింతల శ్రీనివాస్, తాడూరు భరత్ కుమార్, శోభ, కిష్టవ్వ, రాజు, విక్రమ్, చంద్రకళ, దుర్గయ్య పాల్గొన్నారు.



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం



నవ తెలంగాణ-రాయపోల్

ప్రభుత్వం పేద ప్రజలకు తినడానికి రేషన్ బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తే కొంతమంది అక్రమార్కులు వ్యాపారంగా మారుస్తూ విక్రయిస్తున్నారని ఎస్సై విక్కుర్తి రఘుపతి, ఆర్ఐ భాను ప్రకాష్ అన్నారు. శుక్రవారం రాత్రి రాయపోల్ పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమ రేషన్ బియ్యం తరలిస్తు వాహనాన్ని గుర్తించి పోలీస్ స్టేషన్ తరలించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం రాత్రి వడ్డేపల్లి ప్రాంతంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా తిరుగుతుండగా ఆటోను ఆపి ఆటోడ్రైవరును అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వెల్లుపల్లి గ్రామం గుర్జవానికుంట తండాకు చెందిన గుగులోతు అశోక్ చుట్టుపక్కల గ్రామాలలో రూ.10 కిలో చొప్పున కొనుగోలు చేసి రూ.12 విక్రయించడం జరుగుతుందన్నారు. పేద ప్రజల గురించి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది వారి స్వార్థం స్వలాభం గురించి ప్రజల దగ్గర తక్కువ రేటుకు కొనుగోలు చేసుకుని ఎక్కువ రేటుకు వ్యాపారస్తులకు అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారని, అలాంటి వారిపై జిల్లాలో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా పిడిఎస్ రేషన్ బియ్యం విక్రయించడం చట్ట ప్రకారం నేరమన్నారు. కాబట్టి గూగుల అశోక్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం కొనుగోలు చేసినా, ఇతరులు అమ్మినా, అక్రమంగా రవాణా చేసినా, పేద ప్రజల పొట్టకొట్టి అక్రమ వ్యాపారం చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే డయల్ 100, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిటి రణదీవే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాటం

- కార్మికుల సంక్షేమాన్ని మరిచిన బిజెపి ప్రభుత్వం
- సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నేతల వెల్లడి



నవ తెలంగాణ - సిద్దిపేట అర్బన్

సీఐటీయూ అఖిలభారత వ్యవస్థాపక అధ్యక్షులు బి టి రణదీవే 34 వర్ధంతి స్థానిక సిఐటీయు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ రణదీవేను స్మరించుకుంటూ 34 వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఈ పదేండ్ల కాలంలో బిజెపి ప్రభుత్వం దేశంలో చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలన్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా అతి తక్కువ వేతనాలు ఇస్తూ కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మికులను మోడీ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. అనేక రాష్ట్రాల్లో మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అందరం ఐక్యమై దేశంలో ఉన్నటువంటి సమస్యలపై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిరీష రవీందర్ రెడ్డి, శ్రీనివాసు, కనకరాజు కర్ణాకర్ పాల్గొన్నారు..

బీటీరణదీవేకు సీఐటీయూ ఘన నివాళి

నవ తెలంగాణ- దుబ్బాక

బీ.టీ.రణదీవే (బాలచంద్ర త్రయంబక్ రణదీవే) 34 వ వర్ధంతి సందర్భంగా శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో బీ.టీ.రణదీవే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ, దేశంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తూ వారి సంఘాల ఏర్పాటుకు, కార్మికుల హక్కుల హక్కులకై పోరాటం చేసి సాధించి పెట్టిన గొప్ప నాయకుడు బీ.టీ.రణధీవే అని గుర్తు చేశారు. కార్మికుల సమస్యలతో పాటు ఆర్థిక,సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ తన జీవితాన్ని పోరాటాలకు అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. రణదీవే స్ఫూర్తితో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. బీ.టీ.ఆర్ స్ఫూర్తితో ఈ దేశంలో జరుగుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు, కర్షకులు,దేశ ప్రజలందరూ ఐక్యమై బీజేపీ ని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కొంపల్లి భాస్కర్,బత్తుల రాజు,బండారి మహేష్, కృష్ణహరి, సాధిక్, ప్రశాంత్ ,సాయికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



దళితులపై దాడులు చేసే వారికి శిక్షలు తప్పవు

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ- గజ్వేల్ : సమాజంలో తోటి మనుషులైన దళితులను కులం పేరుతో దూషించి, దాడులకు పాల్పడు తూ అవమానపర్చే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చట్టం ప్రకారం శిక్షలు తప్పవని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య హితవు పలికారు. గజ్వేల్ కోర్టులో దళిత న్యాయవాది రాజు పై ములుగు మండలం కొత్తూరు దళిత యువకులు దాస్, శ్రీకాంత్,ఎల్లారావులపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో శనివారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కార్యాలయంలో చైర్మన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ముగిసిన తర్వాత రాష్ట్రమంతా పర్యటించి,కలెక్టర్ లు,పోలీస్ కమిషనర్‌లు, ఎస్పీ లతో సమీక్షించి దాడుల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. దాడుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించమన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు ఎల్లారావు, శ్రీకాంత్, దాస్ పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నా... పట్టించుకోని ప్రభుత్వం

హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్



నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

రాష్ట్రంలో పంటలు ఎండుతున్నా, రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని, ఆరుగాలం శ్రమించిన కర్షకులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మండిపడ్డారు. శనివారం హుస్నాబాద్ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతులకు మద్దతుగా రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ అబద్దాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను దగా చేస్తోందని మండిపడ్డారు. రాజకీయం చేయడం తప్ప, రైతులకు అండగా నిలబడటంలో రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత ఎంపీపీలు లకవత్ మానస సుభాష్, మాలోత్ లక్ష్మి బీలు నాయక్, జెడ్పిటిసి భూక్య మంగా , పట్టణ అధ్యక్షుడు ఎండి అన్వర్, మండల అధ్యక్షుడు గంగం మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వంద అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ గెలిచింది

- దుబ్బాకలో రఘునందన్ రావును 50 వేల ఓట్లతో ఓడగొట్టారు
- 6 గ్యారంటీలు ఆగమైనవి
- ఒక్క రూపాయితో ఫంక్షన్ హాల్ సౌకర్యం
- బీఆర్ఎస్‌లో సేవ చేయడం అదృష్టం
- ఎంపీగా అవకాశం ఇవ్వండి మరింత సేవ చేస్తా
- పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి

నవతెలంగాణ- సిద్దిపేట రూరల్

వంద అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ గెలిచిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం పార్టీ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డితో కలిసి మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ మోసపూరితమైన వాగ్దానాలతో కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలను మోసం చేసి ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లతో బుద్ధి చెప్పి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని వెంకటరామిరెడ్డికి ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరింత సేవ చేసుకునే అవకాశం లభించిందన్నారు. ఎంపీగా గెలిచిన తర్వాత పేద విద్యార్థులకు పివిఆర్ ట్రస్టు ద్వారా ఉచితంగా పోటీ పరీక్షలకు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రెండు కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి ప్రజలకు ఒక్క రూపాయికే ఇవ్వనున్నట్లు తెలిపారు. తాను చనిపోయినా పివిఆర్ ట్రస్టు నడుస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, కోనయ్యగారు ఎల్లయ్య ,ఎంపీపీ శ్రీదేవి , ఒగ్గు బాలకృష్ణ , వైస్ ఎంపీపీ లు సంతోష్, యాదయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ లక్కర్స్ ప్రభాకర్ వర్మ, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎండిన పంటల నివేదికలు ప్రభుత్వానికి అందించాలి

జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ



నవ తెలంగాణ - సిద్దిపేట

యాసంగిలో ఎండిపోయిన వరి, మొక్కజొన్న పంటలకు నష్టపరిహారం అందేలా అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందించాలని జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలోని విపంచికళా నిలయంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలంలో తాగునీటి కొరత రాకుండా మిషన్ భగీరథ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. హరితహారం మొక్కలు ఎండిపోకుండా రెగ్యులర్ గా నీరు అందించాలని సూచించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యము కొనుగోలు చేయాలన్నారు. సర్పంచులు లేనందున గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో ఎండాకాలంలో త్రాగునీటి ఇబ్బంది రాకుండా నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, అవసరమైన చిన్నచిన్న మరమ్మతులను పూర్తి చేసి, వాటర్ సోర్సెస్‌ను రిస్టోర్ చేశామని, అవసరాన్ని బట్టి స్థానిక రిసోర్స్ వాడుకుంటామని తెలిపారు. ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తితే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 230000 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి చెప్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంట పొలాలను పరిశీలించిన వంటేరు





నవతెలంగాణ-జగదేవపూర్

మండలంలోని రాయవరం గ్రామంలో ఎండిపోతున్న పొలాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని రైతులు తమ పొలాలను పారించుకుంటున్న ఘటనను చూసి మాజీ ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి శనివారంనాడు చలించి పోయారు. రైతు కనకయ్య కష్టాలను అడిగి తెలుసుకున్నారు. చేతికొచ్చిన పంట నీళ్లు లేక ఎండిపోతు ఉంటే ట్యాంకర్ల ద్వారా నీళ్లను కొనుక్కు వచ్చి పంటలను పారించుకుంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సక్రమంగా కరెంటు ఇవ్వడం లేదన్నారు గజ్వేల్ నియోజకవర్గంలో కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ లాంటి ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లను రైతులకు ఇవ్వడం లేదన్నారు. రైతుల పొలాలకు నీళ్లు ఇవ్వక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులతో చెలగాటమాడుతుందని రైతులు తీవ్రంగా మండిపడుతున్నారని తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఒక్క గుంట కూడా ఎండిపోయేది కాదని ప్రతి ఎకరానికి సాగునీరు కేసీఆర్ అందించారన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ విధానాల వల్ల గజ్వేల్ నియోజకవర్గంలో కరువు పరిస్థితి ఏర్పడిందన్నారు. కల్లబొల్లి మాటలతో అసత్యపు వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజులలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

నవ తెలంగాణ - కొండపాక

రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడకూడదని వారి కష్టాలు తీర్చడం కోసం మండుటల్లో సైతం సాగునీరు అందించిన ఘనత కెసిఆర్‌దని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఎండిన వరి పంటను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుతో మాట్లాడారు. రైతు తన ఆవేదనను ప్రతాపరెడ్డికి వివరించాడు. తనకున్న రెండు ఎకరాలలో వరి పొలాన్ని వేశానని ఒక ఎకరానికి 25 నుంచి 30 వేల వరకు పెట్టుబడి పెట్టి వరి పంటను వేసుకోవడం జరిగిందన్నారు. సాగునీరు అందక తనకున్న రెండు ఎకరాల పొలం పూర్తిగా ఎండిపోయిందన్నారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఒక్క గుంట కూడా ఎండిపోలేదన్నారు. ఒక్క గంట సేపు కూడా కరెంటు పోయేది కాదన్నారు, 24 గంటల కరెంటు తో పాటు మండుటెండల్లో సైతం పొలాలకు కేసీఆర్ నీళ్లను అందించారని తెలిపాడు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిందన్నారు. రాష్ట్రం ఏర్పడకముందు ఏడారిగా ఉన్న తెలంగాణను పచ్చని పాడిపంటలతో సస్యశ్యామలంగా తయారు చేశాడన్నారు. ప్రతి గుంటకు నీరు అందించాలని రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను నిర్మించి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత కేసీఆర్ దన్నారు. సిద్దిపేట జిల్లాలో కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ లలో పుష్కలంగా గోదావరి నీళ్లు ఉండేవన్నారు. ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా కరీంనగర్ మెదక్ సిద్దిపేట జిల్లాలో రైతులకు ప్రతి గుంటకు మండుటెండల్లో సైతం సాగునీరును కేసీఆర్ ప్రభుత్వం అందించిందన్నారు..కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, అమరేందర్, సున్నం భాస్కర్,మహిపాల్ రెడ్డి,కనకసేన,వంగ శ్రీను,పాండు గౌడ్ తదితరులు ఉన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి

నవ తెలంగాణ-రాయపోల్ : ఏప్రిల్ మాసం అంటేనే మహనీయులకు జన్మనిచ్చిన నెల అని అలాంటి మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తి ప్రదాతలు అయిన బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావుపూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, కాన్సిరాం జయంతి ఉత్సవాలను ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మన దేశంలో 90 శాతం ప్రజలు వేల సంవత్సరాలుగా కుల వ్యవస్థ కారణంగా అణచివేతకు, పీడనకు, వివక్షకు గురై విద్యకు, భూమికి, సంపదకు, రాజ్యాధికారానికి దూరమై దుర్భరంగా బ్రతుకుతూ తరతరాలుగా తమ జీవితాన్ని కోల్పోయారన్నారు. అలాంటి వారిని బాధల నుంచి విముక్తి కల్పించడానికి మహనీయులు జన్మించారన్నారు. వారే జ్యోతిరావుపూలే, డాక్టర్ అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్సీరాం లు వీరి సామాజిక, రాజకీయ యుద్ధం వల్లనే నేడు 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు భారత రాజ్యాంగం ద్వారా మానవ హక్కులను పొందారన్నారు. రాజ్యాధికారాన్ని సాధించడమే మహనీయులకు అందించే ఘన నివాళి అన్నారు. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 11 వ తేదీన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిన వేలాది మందితో భారీ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి అన్ని వర్గాల ప్రజలు, మేధావులు విద్యావంతులు ప్రజాస్వామ్యవాదులు అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు గూని నందు, అర్జున్, కరుణాకర్ పాల్గొన్నారు.



పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

-మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న



నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో తాగునీటి సమస్యలు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శనివారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో తాగునీటి సమస్యలపై ఇంజినీరింగ్ అధికారులు, వార్డ్ ఆఫీసర్స్, వాటర్ సప్లై సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అధికారులందరూ వార్డులోని ప్రతి ఇంటికి తాగునీరు వస్తుందో లేదో చూడాలని సూచించారు. ఏమైనా వాటర్ పైప్స్ , పవర్ బోర్స్ మరియు హ్యాండ్ బోర్స్ లీకేజీ ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ , అసిస్టెంట్ ఇంజనీర్ సాయి ప్రణీత్ , వార్డ్ ఆఫీసర్లు, వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

కుల మతాలకతీతంగా వాసవి క్లబ్ సేవలు

రీజియన్ చైర్మెన్ మాంకాల శ్రీనివాస్



నవ తెలంగాణ - సిద్దిపేట

వాసవి క్లబ్ కులమతాలకు ఆతీతంగా నిరుపేదలందరికీ సేవలను అందిస్తున్నదని రీజియన్ చైర్మన్ మాంకాల శ్రీనివాస్ అన్నారు. వాసవి క్లబ్ వనిత వారి ఆధ్వర్యంలో రీజియన్ చైర్మన్ మాంకాల శ్రీనివాస్ వైశ్యభవన్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఉగాది పంచాంగాలు ఆవిష్కరణ, గోవులకు గోసేవ, 10 మంది నిరుపేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనిత క్లబ్ అధ్యక్షురాలు మరియాల వాణి బాధ్యతలు చేపట్టి 70 రోజుల వ్యవధిలో 60 కార్యక్రమాలు చేసినందుకు వారిని, కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గంప కృష్ణమూర్తి , పుల్లూరి శివకుమార్, నేతి వేణు కుమార్, జిల్లా కార్యక్రమాల బాధ్యులు మాంకాల నవీన్ కుమార్, మర్యాల వీరేశం, సిద్దయ్య , శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొండూరి మాధవి, కోశాధికారి చింత రజని, పి ఆర్ ఓ సోమ మంజుల, జిల్లా రేణుక తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ ప్రభుదాస్

నవ తెలంగాణ- దుబ్బాక



నేడు జరగనున్న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎంఈఓ జోగు ప్రభుదాస్ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ దుబ్బాక పురపాలిక కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాల్లో 563 మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షల్ని రాయనున్నట్లు వెల్లడించారు. లచ్చపేట ఆదర్శ పాఠశాలలో 6వ తరగతికి 193 మంది, 7 వ తరగతికి 98 మంది, 8వ తరగతికి 63 మంది, 9వ తరగతికి 48 మంది, 10వ తరగతికి 11 మంది విద్యార్థులు, దుబ్బాక లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి ప్రవేశం కోసం 150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని వివరించారు.6వ తరగతి ప్రవేశాల కొరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ,7 నుండి 10 తరగతుల ప్రవేశాల కొరకు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.

తుక్కుగూడ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు









నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు శనివారం మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. జన జాతర సభకు మండలంలోని అయా గ్రామాల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు రత్నాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నవ తెలంగాణ - కొండపాక

కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన తుక్కుగూడ బహిరంగ సభకు కొండపాక మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, మాజీ అధ్యక్షుడు అనంతుల నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్ లతోపాటు నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

నవ తెలంగాణ - హుస్నాబాద్ రూరల్

హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే భారీ బహిరంగ సభకు శనివారం హుస్నాబాద్ నుండి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్

తుక్కుగూడలో జరిగిన రాహుల్ బహిరంగ సభకు దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు అన్నారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ తమ వాహనాల్లో బయలుదేరడం జరిగిందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, మల్లారెడ్డి, పడాల మల్లేశం, యాదగిరి ,రాజు ,ఎర్రయ్య, భద్రయ్య, దశరథ రెడ్డి, నర్సా గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- రాయపోల్



ఎండాకాలం సందర్భంగా దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయి. కాబట్టి దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగ ఉండాలని రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి తెలిపారు. సిద్దిపేట జిల్లాలో గత కొద్ది రోజుల నుంచి దొంగతనాలు బాగా జరుగుతున్నాయన్నారు. ఎండాకాలం వచ్చింది కాబట్టి ఇంట్లో ఉక్కపోత ఉండటం వలన మీరు ఇంటి తలుపులు ఓపెన్ చేసి పడుకుంటారన్న సమయంలో దొంగలు పడడానికి అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. కాబట్టి పడుకునేముందు మీ ఇంటి తలుపులు మూయడం మర్చిపోవద్దన్నారు. ఒకవేళ మీరు ఇంటి బయట పడుకున్నట్లయితే మీకు సంబంధించిన బంగారం, డబ్బులు, ఇతర విలువైన వస్తువులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. మీరు మీ ఇంటికి తాళం వేసి వేరే ఊరుకి వెళ్ళినట్లయితే మీ ఇంట్లోని విలువైన వస్తువులను మీతో పాటు తీసుకెళ్లండన్నారు. డబ్బులను బ్యాంకులో జమ చేసుకోండి. మీరు వెళ్లే విషయం మీ పక్క ఇంటివారికి, పోలీస్ వారికి తెలియపరచాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా మీ గ్రామంలో తిరుగుతున్నట్లయితే పోలీసులకు సమాచారం అందజేయలన్నారు. మీ గ్రామంలో నిరంతర నిఘా కోసం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీరు ఇంటి బయట పడుకునేటప్పుడు, ఇంటి డాబాపైన పడుకునేటప్పుడు మీ ఇంటికి తాళం వేసినారా లేదా అనేది జాగ్రత్తగా గమనించాలన్నారు.అదేవిధంగా గ్రామాలలోని గుడులలో ఉన్న హుండీలన్నింటిలో ఉన్న డబ్బులను, దేవతా విగ్రహాల వద్ద ఉన్న బంగారు ఆభరణాలు ఏవైనా ఉంటే ఎండాకాలం అయిపోయేంతవరకు వాటిని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలాన్నరు.

బీఆర్ఎస్ రైతులను నిండా ముంచింది

మెదక్ ఎంపీ స్థానం కాంగ్రెస్ దే

డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్

నవతెలంగాణ - చిన్నకోడూరు



అధికారంలో ఉన్నప్పుడు రైతులను ఏనాడూ పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు అధికారం పోగానే రైతుల పేరుతో పార్లమెంట్ ఎన్నికల సమయంలో డ్రామాలు ఆడుతున్నారని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. తుక్కుగూడలో జరిగే జన జాతర సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఆయన వెళ్ళారు. సిద్దిపేట నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టులు రంగనాయక సాగర్, అన్నపూర్ణ సాగర్‌లు ఉంటే ఒకే ప్రాజెక్టుకు రెండు రకాల పరిహారాలు అందించి రైతులను ముంచింది బిఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి బావి, బోరుబావులకు ఎక్కువ మొత్తంలో ప్రభుత్వం పరిహారం చెల్లిస్తే అదే బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం రూ. లక్ష మాత్రమే పరిహారం చెల్లించి రైతులను నట్టేట ముంచింది నిజం కాదా అన్నారు. రంగనాయక సాగర్‌కు ఆనుకోని ఉన్న భూములు ప్రాజెక్ట్ లో ముంపున గురవుతున్నాయని రైతులను భయభ్రాంతులకు గురిచేసి, తక్కువ ధరకు రైతుల నుండి బలవంతంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేపించుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లో మండలాధ్యక్షుడు కొలిపాక రాజు అధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు ఇంటింటా జెండా కార్యక్రమం నిర్వహించారు.నాయకులు చాడ వెంకట్ రెడ్డి,బుర్ర మల్లేశం,గైని రాజు,తూముల రమేష్,దీటి రాజు,సంగ రవి, పులి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్



బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర నాయకులు, గజ్వేల్ నియోజకవర్గ ఇంఛార్జ్ పూదరి నందన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ అంచెలంచెలుగా దేశంలోనే అత్యంత బలమైన రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బుత్ అధ్యక్షులు బద్రి నరేందర్, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు దిండి నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, ఉపాధ్యక్షులు రంగు ప్రదీప్ గౌడ్, ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, కృష్ణ, మహేష్, వెంకటేష్, మధు గౌడ్, రవి, మల్లేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు వంటేరు పరామర్శ

నవతెలంగాణ - కొండపాక

కొండపాక మండలంలోని పలు గ్రామాల్లో టిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి శనివారం పరామర్శించారు. రాంపల్లిలో కానుగంటి రాజిరెడ్డి తల్లి మరణించడంతో ఆయన కుటుంబాన్ని, తిమ్మారెడ్డిపల్లిలో వార్డు సభ్యుడు బాలయ్య తల్లి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని అనారోగ్యానికి గురైన రాంపల్లిలో ఎలుక రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఆయన వెంట పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, నూనె కుమార్ తదితరులున్నారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో లో ఇటీవల మృతి చెందిన ఎర్ర బాలయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు ఎర్ర బాలయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో కొంపల్లి మహేష్, మచ్చ బాబు బచ్చలి భాస్కర్ ,కుమ్మరి కనకయ్య, ప్రశాంత్, దండే భాస్కర్, రమేష్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించాలి

ఏఐవైఎఫ్ మండలాధ్యక్షుడు మహేశ్ డిమాండ్

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజల నుండి ప్రభుత్వం స్వీకరించిన ఆరు గ్యారెంటీల దరఖాస్తుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించాలని ఏఐవైఎఫ్ మండలాధ్యక్షుడు దొంతరవేణి మహేశ్ డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మహేశ్ మాట్లాడారు. రాష్ట్రంలో అర్హులైన కుటుంబాలకు ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి ప్రజల నుండి ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించడం అభినందనీయమన్నారు. ప్రజలు సమర్పించిన ఆరు గ్యారెంటీల దరఖాస్తుల్లో అర్హులకు న్యాయం చేకూర్చేలా ప్రభుత్వం మళ్లీ మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు కట్కూరి నరేష్,లడే నరేష్,అంతటి సురేష్ పాల్గొన్నారు.